# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
8-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 3

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# బ్లాక్ మండే..

## ట్రంప్ సృష్టించిన బీభత్సానికి కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

## వెంటాడిన వాణిజ్య యుద్ధం, ఆర్థిక మందగమనం భయాలు

- భారత్‌సహా ప్రపంచవ్యాప్తంగా భీకర నష్టాల్లో సూచీలు
- 14.10 లక్షల కోట్లు కరిగిపోయిన మదుపరుల సంపద
- ఒక్కరోజే సెన్సెక్స్ 2,227, నిఫ్టీ 743 పాయింట్లు క్షీణత
- ఇంట్రా-డేలో 3,940.. 1,161 పాయింట్లు పతనం
- రూ.14.10 లక్షల కోట్లు కరిగిపోయిన మదుపరుల సంపద
- ఒకానొక దశలో రూ.20.16 లక్షల కోట్లు ఆవిరి
- మెటల్, రియల్టీ, కమోడిటీ, ఇండస్ట్రియల్ షేర్లు కుదేలు

- మిగతా 2వ పేజీలో



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది.

**ముంబై (క్రైమ్ మిర్రర్):** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి.




# గ్యాస్ బండపై రూ. 50 వడ్డింపు

- సీఎన్‌జీపైనా రూపాయి పెంపు
- అర్ధరాత్రి నుంచే అమల్లోకి
- పెట్రోల్, డీజిల్‌పై రూ. 2 ఎక్సైజ్ సుంకం
- పెట్రోలియం సంస్థల నష్టాలతో ధరల పెంపు తప్పలేదన్న కేంద్రం
- పెట్రో భారం సామాన్యులపై ఉండదని స్పష్టికరణ

**న్యూఢిల్లీ , (క్రైమ్ మిర్రర్):** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు.

మిగతా 2లో




# అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు

- 200 ఎకరాల్లో ఏర్పాటుకు యత్నం
- ప్రతి నియోజకవర్గంలో వందపడకల ఆస్పత్రి
- ప్రజల హెల్త్ వివరాలతో డిజిటల్ కార్డులు
- జూన్ 15నకుప్పంలో ప్రారంభం
- హెల్త్‌పై సిఎం చంద్రబాబు వివరణ

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు చేయబోతున్నామని

మిగతా 2లో

## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై

# నోరు మెదపరేం

- పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- బిజెపి, బిఆర్ఎస్ రెదూ ఒక్కగూటి పక్షులే
- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..

మిగతా 2లో



## 15న జపాన్ వెళ్లనున్న

# రేవంత్‌రెడ్డి బృందం

- రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరించటంపై ఫోకస్
- నేడు అహ్మదాబాద్‌కు సీఎం రేవంత్, మంత్రులు

హైదరాబాద్: జపాన్‌లో జరిగే ఒసాకా-కన్సాయ్ ఎక్స్‌పో- 2025కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెళ్లనున్నారు. ఈ నెల 15వ తేదీ అర్ధరాత్రి హైదరాబాద్ నుంచి బయల్దేరి వారు జపాన్ వెళ్తారు. వారి వెంట పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్,

మిగతా 2లో



# తుది దశలో ఆ మెట్రో డీపీఆర్‌లు

- నిర్మాణ వ్యయంపై త్వరలో అంచనాలు
- రెండో దశ 'బి'కేటగిరీలో మూడు కారిడార్లు
- కేంద్రం అనుమతి కోసం ఎదురుచూపులు
- డబుల్‌డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌లపై ప్రతిష్టంభన

హైదరాబాద్: మెట్రో రెండో దశ 'బి'విభాగం కింద ప్రతిపాదించిన నార్త్ సిటీ, ఫోర్త్ సిటీ మెట్రో ప్రాజెక్టుల సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలు (డీపీఆర్‌లు) తుది దశకు చేరుకున్నాయి.

మిగతా 2లో

# గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

- గత ఐదేళ్లలో కనీసం రోడ్లను కూడా వేయలేదు
- చంద్రబాబును కోరిన వెంటనే 49కోట్లు విడుదల
- అడవితల్లి బాట కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం






# బ్లాక్ మండే..

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాక్‌లు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్ఠానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్స్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

**స్వయంగా చేసుకున్న గాయాలు: జైరాం రమేశ్**

స్టాక్ మార్కెట్లు భారీగా పతనం కావడానికి మోదీ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ విమర్శించింది. మార్కెట్లు నష్టపోవటం చూసి తనకు ఎలాంటి ఆశ్చర్యం కలగలేదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ అన్నారు. ఆర్థిక వ్యవస్థల పతనం.. స్వయంగా చేసుకున్న గాయాలుగా ఆయన అభివర్ణించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని మోదీ చర్యల కారణంగా మార్కెట్లు తీవ్రంగా నష్టాలు చవిచూస్తున్నాయని ఆరోపించారు. టారిఫ్‌లకు తగ్గట్టుగానే మార్కెట్లు స్పందిస్తున్నాయని అన్నారు. 'ప్రధాని



మోదీ, డొనాల్డ్ ట్రంప్ మంచి స్నేహితులుగా అభివర్ణించటంలో ఆశ్చర్యం లేదు. ఎందుకంటే.. ఇద్దరూ తమ ఆర్థిక వ్యవస్థలు పతనం కావడానికి స్వయంగా సమస్యలు సృష్టించుకోవటంలో నిపుణులు.

**చేదుగా ఉన్నా మందు వేసుకోవాల్సిందే: ట్రంప్**

వ్యాధి నయం కావాలంటే మందు చేదుగా ఉన్నప్పటికీ, తీసుకోవలిసిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఆయన ఇటీవల వివిధ దేశాల దిగుమతులపై సుంకాలను విధించడంతో అమెరికా సహా ప్రపంచ దేశాల మార్కెట్లు కుదేలవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వాణిజ్యలోటు గాడిలో పడే వరకు సుంకాలను తగ్గించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ మార్కెట్ల పతనాన్ని తాను కోరుకోలేదని, భారీ అమ్మకాల గురించి ఆందోళనకు గురికావడం లేదని చెప్పారు. తాను ఐరోపా, ఆసియా దేశాల అధినేతలతో చర్చించానని, ఇప్పుడు వారంతా అమెరికాతో ఒప్పందాల కోసం ఆత్రుతపడుతున్నారని తెలిపారు.

**రంగాల వారీగా నష్టాలు..**

మెటల్ షేర్లను మదుపరులు గట్టిగానే దూరం పెట్టారు. దీంతో బీఎస్ఈలో మెటల్ సూచీ గరిష్ఠంగా 6.22 శాతం నష్టపోయింది.

## అమరావతిలో మెగా హెల్త్ హబ్ ఏర్పాటు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (ప్రకటించారు. రాజధాని అవసరాలతో పాటు,రాష్ట్ర వ్యాప్తంగా ఆస్పత్రులు నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. త్వరలోనే ఏపీ వ్యాప్తంగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తాం.. ప్రస్తుతం పైలట్‌గా డిజిటల్ హెల్త్ నర్వ్ సెంటర్ ను కుప్పంలో చేశాం.. త్వరలో చిత్తూరు జిల్లాలో చేయబోతున్నాం.. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ హెల్త్ రికార్డ్స్ తయారు చేస్తాం.. త్వరలో పిల్లల హెల్త్ రికార్డు లను కూడా డిజిటల్ లాకర్ లో పెడతాం.. ఏపీలో అందరికీ ఐడీ కార్డులు జారీ చేస్తామని స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో సీఎం మాట్లాడుతూ.. ఏపీలో వైద్యం, ఆరోగ్యంపై చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే ఏపీలో పెరిగిన వైద్య ఖర్చులు, వివిధ వ్యాధుల వివరాలు వెల్లడించారు. అమరావతిలో మెగా గ్లోబల్ మెడిసిటీ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని.. మొత్తం 200 ఎకరాలు ఇందుకు అవసరం అవుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇది ఏర్పాటు చేస్తుందన్నారు. అమరావతిలోని హెల్త్ సిటీలో ఏర్పాటు చేస్తామన్నారు. అతి త్వరలో దీనిపైన నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రతి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. 19,264 కోట్లు- వైద్యారోగ్యశాఖలో ఖర్చు చేస్తున్నామని.. ఆశించిన ఫలితాలు మాత్రం రావడంలేదన్నారు. ఆసుపత్రుల్లో రూమ్ ఛార్జీలు ఎక్కువ అవుతున్నాయని.. అందుకే ఓ వినూత్నమైన ప్రయోగం చేస్తున్నామని చెప్పారు. అన్ని నియోజకవర్గాల్లో 100 - 300 పడకల ఆస్పత్రుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కోనసీమ, కాకినాడ, ఎన్టీఆర్ జిల్లాల్లో గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువయ్యాయన్నారు. గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో డయాబెటీ-స్ ఎక్కువగా ఉందన్నారు. ప్రకాశం, కర్నూలు అనంతపురంలో రెస్పిరేటరి సంబంధిత వ్యాధులు వ్యాప్తి జరుగుతోందని సీఎం అన్నారు. ఎస్సీడీ సర్వే 2.0 జరిగిందని.. ఇప్పుడు 3.0 జరుగుతోందన్నారు. ఐదేళ్లలో ఆసుపత్రులకు వచ్చిన డేటా ఆధారంగా ఏ జిల్లాల్లో ఏ వ్యాధి ఎక్కువ అనే లిస్ట్ సిద్ధం చేశామన్నారు.8 లక్షల మంది బీపీ, షుగర్ బాధితులు చికిత్స తీసుకోవడం లేదన్నారు. షుగర్ వ్యాధి స్త్రీలు, పురుషులకు సమానంగా వస్తోందని తెలిపారు. ఆహారపు అలవాట్ల వల్లే షుగర్ ఎక్కువగా వస్తోందన్నారు. ఆడవాళ్లలో గుండె సబంధిత వ్యాధులు తక్కువ వస్తున్నాయని తెలిపారు. క్యాన్సర్ విషయంలో ఆడవాళ్లు ఎక్కువగా బాధపడుతున్నారన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌తో ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారన్నారు. లివర్ సంబంధిత వ్యాధులు మగవారికి ఎక్కువగా వస్తున్నాయని.. దీనికి కారణం లిక్కర్ అని అన్నారు. న్యూరలాజికల్ ఇష్యూలు మిడిల్ ఏజ్‌లో ఎక్కువ వస్తున్నాయని చెప్పారు. మగవారికి హైపర్ టెన్షన్ తక్కువ అని.. ఆడవాళ్లకు ఎక్కువన్నారు. మహిళలు ఎక్కువ స్ట్రెస్ తీసుకుంటు-న్నార అన్నారు. ఎక్కడ రైస్ ఎక్కువ తింటారో అక్కడ డయాబెటిక్ ఉందన్నారు. వెనుకబడిన జిల్లాల్లో డయాబెటిక్ తక్కువగా ఉందని తెలిపారు. ఏపీలో మన్యం జిల్లాలో వ్యాధులు తక్కువగా ఉన్నాయని.. మంచి వాతావరణం, సాంప్రదాయ ఆహారం అందుకు కారణమని చెప్పుకొచ్చారు. టాప్ టెన్ డిసీజెస్ కంట్రోల్‌కు ప్రపంచం ఏం చేస్తుందో చూశామన్నారు. ఇటీవలే ఏఐతో కూడిన న్యూట్రిషనల్ యాప్ తయారు చేశామని.. యాప్‌కు స్కోచ్ అవార్డు కూడా వచ్చిందని తలెపారు. ఇప్పటి వరకు 4 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని వినియోగిస్తున్నారన్నారు. పొగాకు, ఆల్కహాల్, డ్రగ్స్ దూరంగా ఉంటే మంచిదన్నారు. మిల్లెట్స్, బ్రౌన్ రైస్ ఎక్కువగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. పంజాబ్ క్యాన్సర్ క్యాపిటల్ అయిందని.. దీని కౌంటర్ కోసం నేచురల్ ఫార్మింగ్ చేస్తున్నామన్నారు. ఫుడ్ యాజ్ ఏ మెడిసిన్.. కిచెన్ యాజ్ ఏ ఫార్మసీ అని.. దీని వల్ల ప్రభుత్వ బడ్జెట్ కూడా తగ్గుతుందన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ నుంచే పిల్లలకు ఫుడ్ హ్యాబిట్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. కుప్పంలో డిజిటల్ నర్వ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మానిటరింగ్, అలెర్ట్‌లు ఎప్పటికప్పుడు ఇచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో మొబైల్ వాహనం ఇళ్ల వద్దకే వెళ్లి వైద్య పరీక్షలు చేస్తుందన్నారు సీఎం చంద్రబాబు.. మొత్తం 27 పరీక్షలు మొబైల్ వ్యాన్ ద్వారా నిర్వహించేందుకు ఇప్పటికే కార్యాచరణ సిద్ధం చేశాం.. ఈ వ్యవస్థల రూపకల్పనకు టాటా సంస్థతో పాటు-, బిల్ గేట్స్ ఫౌండేషన్, ఏపీ మెడ్ టెక్ పార్క్ సహకరిస్తాయన్నారు. రాష్ట్రంలో ప్రభావితం చేస్తున్న 10 ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అధికారులను నియమిస్తాం.. క్యాన్సర్ కు ఇప్పటికే డాక్టర్ నోరి దత్తాత్రేయుడు ను నియమించాం.. హెల్తీ వెల్థీ హ్యాపీ ఏపి మా ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నాం.. అన్నారు.

## గిరిజన గ్రామాలను విస్మరించిన జగన్

**విశాఖపట్టణం, (క్రైమ్ మిర్రర్):** గత ప్రభుత్వం గిరిజన గ్రామాలను, గూడాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ మండిపడ్డారు. గిరిజన ఆవాసాలకు కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేదన్నారు. డోలీ బాధలతో వారు ఎన్నో అవస్థలు పడ్డా పట్టించుకోలేదన్నారు. అడవి తల్లిని నమ్ముకుంటే మనకు బువ్వ పెడుతుంది.. నీడనిస్తుందని పవన్‌కల్యాణ్ అన్నారు. అలాంటి అడవిని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా దుంబ్రిగుడలో 'అడవితల్లి బాట' కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పలు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి పవన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దుంబ్రిగుడలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కావాలని సీఎం చంద్రబాబును కోరితే 24 గంటల్లో రూ.49 కోట్లు మంజూరు చేశారని అందుకు చంద్రబాబుకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. గిరిజన సమస్యలపై సిఎం తోణం స్పందించారని అన్నారు.. అడవి, ప్రకృతిపై నాకు అపారమైన ప్రేమ, గౌరవం ఉన్నాయి. అరకు అద్భుతమైన ప్రాంతం.. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. మన్యం ప్రాంతాల్లో సరైన రహదారి సౌకర్యం లేక గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గిరిజన ప్రజల జీవనశైలి మెరుగుపరచాల్సి ఉందని, ఈ ప్రాంతంలో రోడ్లు బాగుండాలని అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లకు రూ.92 కోట్లే ఖర్చు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఏడాదిలోపే రూ.1,500 కోట్ల విలువైన పనులను మంజూరు చేశామని వివరించారు. టెండర్లు కూడా పిలిచామని,వారంరోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ ప్రాంతంలో కూటమి పార్టీలకు ఓట్లు పడకపోయినా మీ బాగోగులు చూడటానికి మేం ఉన్నాం. ప్రభుత్వాలు, పార్టీలు మారుతుంటాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నామని పవన్‌కల్యాణ్ అన్నారు. అంతకుముందు పెదపాడు గ్రామంలో గిరిజనులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారు. చాపురాయి ప్రాంతాన్ని దాటుకుంటూ గిరిశిఖర గ్రామానికి ఆయన వెళ్లారు. అక్కడి ప్రజలతో సుమారు గంటసేపు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి..

చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు..

## తుది దశలో ఆ మెట్రో డీపీఆర్‌లు

ప్రస్తుతం మూడు కారిడార్‌ల అలైన్‌మెంట్‌లు, నిర్మాణ వ్యయంపై అంచనాలను సిద్ధం చేస్తున్నారు. మరో వారం, పది రోజుల్లో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ (హెచ్‌ఏఎంఆర్ఎల్) సంస్థ తుది మెరుగులు దిద్ది ప్రభుత్వానికి పారిశ్రామికవేత్తలు పాల్గొంటారు. భారత్ నుంచి కూడా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొననున్నట్లు సమాచారం.రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరించేందుకు ఒసాకా షోను వేదిక చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో దావోస్ వెళ్లిన రెండు దఫాల్లోనూ దాదాపు రూ.2.20 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి అవగాహన ఒప్పందాలు కుదర్చుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఒసాకా ఉత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారని సమాచారం. తెలంగాణలో ప్రభుత్వం ఏయే రంగాలకు ఎలాంటి ప్రోత్సాహకాలను అందిస్తుంది? ఇక్కడ ఉన్న పెట్టుబడి వాతావరణం, స్కిల్డ్, అన్‌స్కిల్డ్ లేబర్‌తోపాటు, విద్యుత్, నీటి సరఫరా, భూముల కేటాయింపు, అనుమతులు, రాయితీలు తదితర అంశాలపై రాష్ట్ర బృందం ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు తెలిసింది. గతంలో రాష్ట్రం నుంచి ఇలాంటి షోకేస్ చేసే ప్రయత్నం జరగలేదని ఓ ఉన్నతాధికారి తెలిపారు. నేడు అహ్మదాబాద్‌కు సీఎం: సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం అహ్మదాబాద్ వెళ్లనున్నారు. మంగళ, బుధవారాల్లో అక్కడ జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, ఏఐసిసి సమావేశాల్లో పాల్గొనేందుకు ఉదయం ఆయన బయలుదేరి వెళ్లనున్నారు. ఈ సమావేశాల డ్రాఫ్ట్ కమిటీలో సభ్యులుగా ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర్ రాజనర్సింహా, వంశీచంద్‌రెడ్డి ఇప్పటికే అహ్మదాబాద్ చేరుకున్నారు. కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుడి హోదాలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ సమావేశాల్లో పాల్గొంటారు.

## గ్యాస్ బండపై రూ. 50 వడ్డింపు

ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది.

## 15న జపాన్ వెళ్లనున్న రేవంత్‌రెడ్డి బృందం

పారిశ్రామికవేత్తలు పాల్గొంటారు. భారత్ నుంచి కూడా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, పారిశ్రామిక వేత్తలు పాల్గొననున్నట్లు సమాచారం.రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాలను వివరించేందుకు ఒసాకా షోను వేదిక చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో దావోస్ వెళ్లిన రెండు దఫాల్లోనూ దాదాపు రూ.2.20 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి అవగాహన ఒప్పందాలు కుదర్చుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఒసాకా ఉత్సవంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కూడా పాల్గొంటారని సమాచారం. తెలంగాణలో ప్రభుత్వం ఏయే రంగాలకు ఎలాంటి ప్రోత్సాహకాలను అందిస్తుంది? ఇక్కడ ఉన్న పెట్టుబడి వాతావరణం, స్కిల్డ్, అన్‌స్కిల్డ్ లేబర్‌తోపాటు, విద్యుత్, నీటి సరఫరా, భూముల కేటాయింపు, అనుమతులు, రాయితీలు తదితర అంశాలపై రాష్ట్ర బృందం ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు తెలిసింది. గతంలో రాష్ట్రం నుంచి ఇలాంటి షోకేస్ చేసే ప్రయత్నం జరగలేదని ఓ ఉన్నతాధికారి తెలిపారు. నేడు అహ్మదాబాద్‌కు సీఎం: సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం అహ్మదాబాద్ వెళ్లనున్నారు. మంగళ, బుధవారాల్లో అక్కడ జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, ఏఐసిసి సమావేశాల్లో పాల్గొనేందుకు ఉదయం ఆయన బయలుదేరి వెళ్లనున్నారు. ఈ సమావేశాల డ్రాఫ్ట్ కమిటీలో సభ్యులుగా ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర్ రాజనర్సింహా, వంశీచంద్‌రెడ్డి ఇప్పటికే అహ్మదాబాద్ చేరుకున్నారు. కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుడి హోదాలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ సమావేశాల్లో పాల్గొంటారు.

# అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

## నేడు ఇందిరాపార్క్ వద్ద కమవిత దీక్ష

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు

నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు- ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటు-పై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.




# నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

## మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

# యువతిపై అత్యాచారయత్నం

## ప్రతిఘటించి తప్పించుకున్న యువతి


**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నగరంలో రోజురోజుకూ అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయి. బయటకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఇంటికి ఇస్తారా అనే సందేహం తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళలను కలిగిస్తోంది. ఈనేపథ్యంలోనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగులు యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారు. కానీ యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడింది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ దుండగుల భారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మధ్య కాలంలో రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

# నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యులేట్ చేయలేదు : మన్నె క్రిశాంక్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. జింకలు ఎందుకు రోడ్ల మీదకు వచ్చాయి.. ఇళ్లలోకి ఎందుకు వెళ్లాయి.. అవన్నీ వీడియోలు ఉన్నాయని క్రిశాంత్ తెలిపారు. అక్కడ జింకలు లేవు, నక్కలు ఉన్నాయని అంటున్నారని విమర్శించారు. కంచె గచ్చిబౌలి భూముల్లోకి ఎవరూ రావవద్దని ఆంక్షలు పెట్టారని.. ఇప్పుడు ఏఐతో వీడియోలు సృష్టించారని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసలు ఏఐ గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు ఉందా అని ప్రశ్నించారు. నిజంగానే అక్కడ జింకలు, నెమ్మళ్లు ఉన్నాయని జాతీయ స్థాయిలో నిరూపితమైందని తెలిపారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం తనపై నాలుగు కేసులు పెట్టిందని విమర్శించారు. జింకలు చనిపోవడానికి కారణమెవరు? ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరని మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు.

# వైభవంగా రామయ్య పట్టాభిషేకం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ



తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమాచంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు. మహా పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆ రామయ్య పట్టాభిషేకాన్ని వీక్షించి పునీతులయ్యారు. రాత్రికి రథోత్సవం నిర్వహించనున్నారు. ఈ మహోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో శ్రీరామనవమి మహా పట్టాభిషేకం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రం, దేశం పాడి పంటలతో సుసంపన్నంగా ఉండాలని కోదండ రాముడుని వేడుకున్నానని తెలిపారు. రాముల వారి కళ్యాణం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించిన అధికారులకు, విచ్చేసిన భక్తులకు, మీడియా ప్రతినిధులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాగా.. రాముల వారి పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొనేందుకు సోమవారం ఉదయం సారపాకకు చేరుకున్న గవర్నర్‌కు హెలిప్యాడ్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఆపై మిథిలా కళ్యాణ మండపానికి చేరుకున్న గవర్నర్‌కు ఆలయ మర్యాదలతో అర్చకులు, మంత్రి తుమ్మల స్వాగతం పలికారు.

# సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

## ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు

## సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ-, హాస్పిటాలిటీ-, ఇతర



రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.



# ఆర్టీసీ కలెక్టర్‌కు సీఎం బంపర్‌ఆఫర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్?చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు.

# కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు.



అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.

## ఎడిటోరియల్



# అమెరికన్ గోల్డ్ కార్డుకు భారీగా స్పందన

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే గోల్డ్ కార్డు ఆఫర్ ప్రకటించిన వెంటనే భారీగా స్పందన వస్తోంది. ఆదాయం పెంచుకునేందుకు ట్రంప్ వేసిన ఎత్తుగడలు ఫలిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడి వీసా ఈబీ-5 స్థానంలో గోల్డ్ కార్డు తీసుకురానున్నట్లు వెల్లడించాక పలువురు ఆసక్తి చూపుతున్నారు. 5 మిలియన్ డాలర్లు అంటే సుమారు 44 కోట్లు చెల్లించగలిగే వారికి నేరుగా అమెరికా పౌరసత్వాన్ని ఇస్తున్నారు. ట్రంప్ ప్రకటించిన ఈ గోల్డ్ కార్డుకు అమెరికాలో భారీ స్పందన ఉన్నట్లు తెలుస్తోంది.**

ఈ నేపథ్యంలో తాజాగా గోల్డ్ కార్డుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను అధ్యక్షుడు విడుదల చేశారు. ట్రంప్ చిత్రంతో ఉన్న ఈ గోల్డ్ కార్డును ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో మాట్లాడే సమయంలో చూపించారు. ఈ గోల్డ్ కార్డును 5 మిలియన్ డాలర్లు చెల్లించి ఎవరైనా సొంతం చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాదు ఈ గోల్డ్ కార్డును తానే మొదట కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రకటించారు. రెండో కొనుగోలుదారు ఎవరో తనకు తెలియదని చెప్పారు. ఈ గోల్డ్ కార్డు రెండు వారాల్లో అమ్ముడ యిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పౌరసత్వ కార్డుల ద్వారా వేగంగా జాతీయ ఆర్థిక సంక్షోభాన్ని

కొంత వరకు తగ్గించవచ్చన్న అభిప్రాయంలో ట్రంప్ ఉన్నారు. ఈ క్రమంలో ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా ప్రోగ్రామ్ స్థానంలో గోల్డ్ కార్డు ఆఫర్లను ప్రకటించారు. ఈబీ-5 ప్రోగ్రామ్ ద్వారా అమెరికాలో పెట్టు-బడి పెట్టే విదేశీయులకు గ్రీన్ కార్డు ఇస్తారు. గోల్డ్ కార్డులను అమ్మనున్నామని, 5 మిలియన్ల డాలర్లకే ఆ కార్డును ఇవ్వనున్నట్లు- ట్రంప్ ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించారు. ట్రంప్ ప్రకటనతో ఈ గోల్డ్ కార్డులకు భారీ గిరాకీ ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక్కరోజులోనే ఏకంగా 1,000 గోల్డ్ కార్డులు విక్రయించినట్లు వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్నిక్ ఇటీ-వలే వెల్లడించారు. వీటి ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు సేకరించినట్లు- తెలిపారు. 'ప్రపంచ వ్యాప్తంగా 37 మిలియన్ల మందికి గోల్డ్ కార్డును కొనుగోలు చేయగల సామర్థం ఉంది. ఒక మిలియన్ మంది వీటిని కొనుగోలు చేస్తారని అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారు. వీటిద్వారా 5 ట్రిలియన్ డాలర్లు సేకరించే అవకాశం ఉంది' అని లుట్నిక్ పేర్కొన్నారు. అసలు ఈ గోల్డ్ కార్డు ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఎవరిదన్న ప్రశ్నకు బదులిస్తూ.. అధ్యక్షుడు ట్రంప్‌దే అని బదులిచ్చారు. 'పెట్టుబడిదారు జాన్ పాల్సన్‌తో జరిగిన సమావేశంలో ట్రంప్ మదిలో నుంచి వచ్చిన ఆలోచన ఇది. అధ్యక్షుడి ఆలోచనను అమలు చేయడమే నా బాధ్యత. ఇందుకోసం నా వద్ద ప్రణాళిక ఉంది' అని చెప్పుకొచ్చారు. ఇకపోతే అమెరికా వలస విధానాల్ని మరింత కఠినతరం చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు వలసదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. స్వదేశానికి వెళ్తే.. తిరిగి అమెరికాకు రానిస్తారా? లేదా? అన్నదానిపై హెచ్1బీ వీసాదారులలో అనుమానాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ వంటి ప్రఖ్యాత టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. తమ కంపెనీల్లో పనిచేస్తున్న హెచ్1బీ వీసాదారులను అప్రమత్తం చేస్తూ.. దేశాన్ని వీడొద్దని సూచించాయి. మళ్లీ అమెరికాకు తిరిగిరావడానికి అనుమతి ఉంటుందో? లేదోననే అనుమానాలు ఉన్నందున.. ఈ హెచ్చరికలు జారీచేస్తున్నట్లు సదరు కంపెనీలు పేర్కొన్నాయి. అమెరికాను వీడొద్దంటూ ఆయా ఐటీ కంపెనీలు తమ సిబ్బందికి ఇప్పటికే సూచించాయి. దీంతో భారత్ ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్టు పలువురు హెచ్1 బీ వీసాదార్లు చెప్పినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనం పేర్కొన్నది. ఒకవేళ చట్టాన్ని మార్చితే, వలసదార్ల పిల్లల పౌరసత్వం అగమ్యగోచరంగా మారేట్టు ఉందని ఒకరు వాపోయారని వార్తా కథనం తెలిపింది. అమెరికా పౌరులు మినహా, మిగతా అందరూ అక్రమ వలసదారులే అన్న భావన అక్కడ నెలకొని ఉందని భారతీయ వలసదారులు చెబుతున్నారు. దీంతో తాము ఎక్కడికి వెళ్లినా అవసరమైన పత్రాలన్నీ వెంట తీసుకెళ్తు న్నామని చెప్పారు.

# ఆన్‌లైన్ జూదాలను అడ్డుకోలేరా !


**జూదాలు ప్రాణాలు తీస్తున్నాయి. జూదమొక్కటే కాకుండా మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటివన్నీ యువతను మత్తులో దింపుతున్నాయి. ఆ తరవాత అరాచక శక్తులుగా చేస్తున్నాయి. చివరకు ప్రాణ్నాలు తీస్తున్నాయి. వందలాదిమంది యువత ఆన్‌లైన్ గేమ్‌లకు బలవుతున్నారు. అయినా కఠిన చర్యలు కానరావడం లేదు. విచ్చలవిడి స్వేచ్ఛ కూడా భయంలేకుండా చేస్తోంది.చట్టాలను గౌరవించడం లేదు. హత్యలు,ఆత్మహత్యలు సర్వసాధారణం అయ్యాయి.**

వీటిని అరికట్టేందుకు నిరంకుశ విధానాలు అవసరం. ప్రధానంగా బెట్టింగ్ యాప్‌లతో డబ్బుతో పాటు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అరికట్టాల్సిన పాలకులు చోద్యం చూస్తున్నారు. ముందుగా ఇంటర్‌నెట్ నుంచి

ఇలాంటివన్నీ తక్షణం నిషేధిస్తే తప్ప యువతను రక్షించుకోలేం. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు....కోడి పందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే

మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది.

ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల





ఇలాంటి యాప్‌లను నిషేధించే విషయంలో చర్యలు లేవు. యాప్లు, మద్యం, గుట్కా ప్రకటనలు నేటికీ వస్తున్నాయి. ప్రముఖ నటులు నటించిన ప్రకటనలు టీవీల్లో కోకొల్లలు. వీటిని తక్షణమే నిషేధించాలి. ఆన్‌లైన్‌లో బెట్టింగ్ యాప్‌లను పోర్న్ వీడియోలను నిలిపివేయాలి. గల్ఫ్, చైనా, కొరియా లాంటి దేశాల్లో ఇలాంటి వీడియాలో అస్సలు కనిపించవు. వాటిపై సంపూర్ణ నిషేధం ఉంది. మనం మాత్రం యదేచ్ఛగా ప్రోత్సహిస్తున్నాం. ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు...ఇలా చెప్పుకుంటూ పోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన దేశంలో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. వీటి బారిన పడి యువత ప్రాణాలు తీసుకుంటున్నారు. డబ్బులు వస్తున్నాయి కదాని టీవీ ఛానళ్లు యధేచ్ఛగా ప్రసారం చేస్తున్నాయి. క్రికెట్ బెట్టింగ్ యాప్ మాయలో పడి ఇటీవల ఓ యువకుడు ఇంట్లో ఉన్నదంతా ఊడ్చేశాడు. అలాగే దానిని మానుకోలేక పోతున్నానని చెబుతూ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దేశంలో ఇలాంటి ఆత్మహత్యలు నిత్యకృత్యంగా మారాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది.ఈ బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం.

దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. దీంతో కోట్లాది రూపాయలు ఏటా చేతులు మారుతున్నాయి. కొందరను బికారులై రోడ్డున పడుతున్నారు. పేకాట స్థావరాలకు లెక్కేలేదు. చాటుమాటుగా నేటికీ పేకాటను ఆడేస్తున్నారు.యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు వేలల్లో ఉంటున్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. ఎన్నో కుటుంబాలు అనాధలయ్యాయి. పిల్లలను పోగొట్టుకున్న తల్లిదండ్రులు బాధలు వర్ణనాతీతం. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు చూస్తున్నాం.. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు తోణం స్పందించాలి. సమాజానికి చేటు చేస్తున్న ఇటువంటి యాప్‌ల ద్వారా డబ్బు సంపాదించాలన్న యావ నుంచి వారు బయటపడాలి. బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబాయ్ లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్

యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆయా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం,

కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు- కేంద్రం ప్రకటించింది. దీనిపై దండిగా ఆదాయం రావడంతో నిషేధంపై ప్రభుత్వం పెద్దగా శ్రద్ధ పెట్టడం లేదు. ప్రజలు ఊమయినా ఫరవాలేదు... మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. సులభంగా ఆదాయం రావాలన్న మోజులో యువత ఉన్నట్లుగానే, ప్రభుత్వాలకు కూడా జిఎస్టీ ద్వారా ఆదాయం పెరిగితే చాలన్న విధంగా ఉంది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందంటే దేనినైనా ప్రమోట్ చేస్తామన్న రీతిలో ప్రభుత్వం తీరు ఉంది. వ్యభిచారంపై వందశాతం జిఎస్టీ వస్తుందంటే..అనుమతిస్తారా అన్నది ఆలోచించాలి. కేంద్రం తక్షణం ఇలాంటి దుర్మార్గపు యాప్‌లను నిషేధించాలి. వీటిపై తక్షణం నియంత్రణ విధించాలి. ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే ఉపేక్షించడం సరికాదు. సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతో యువత మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు నిషేధించకుండా ప్రోత్సహించడం దారుణం కాక మరోటి కాదు. ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి ఇలాంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరించాలి. దేశాన్ని నిర్వీర్యం చేసే యాప్‌లను, ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి. యువత పెడదారి పడుతున్న వేళ కఠిన నిర్ణయాలకు పూనుకోవాలి.

(ఆధ్యాత్మిక చింతన)



## తిరుమలలో పెరిగిన రద్దీ

### వైభవంగా గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలు

**తి**రుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం తరలివచ్చారు. దీంతో వైకుంఠ కాంప్లెక్స్ లోని 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. ఈ క్రమంలో టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం 12 గంటల సమయం పడుతుంది. ఇక, గురువారం శ్రీవారిని 58,864 మంది భక్తులు దర్శించుకున్నారు. 25,784 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. హుండీ ఆదాయం రూ.4.51 కోట్లుగా ఉందని టిటిడి అధికారులు వెల్లడించారు.ఇదిలావుంటే తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం రాత్రి స్వామివారు అశ్వ వాహనంపై భక్తులను అనుగ్రహించారు. రాత్రి 8 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తున్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియాలను నియమించే నియామకుడు. పరమాత్మను అశ్వస్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వ వాహనాధిరూఢడై భక్తులకు దర్శనమిచ్చి తద్వారా తన కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండమని నామ సంకీర్తనాద్యుపాయాలను ఆశ్రయించి తరించమని ప్రబోధిస్తున్నాడు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, డెప్యూటీ ఈవోలు గోవిందరాజన్, నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండ్ ముని శంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## వక్ఫ్ బిల్లు ఆమోదంపై ప్రధాని హర్షం

చారిత్రాత్మక మలుపు అని పేర్కొన్న మోడీ

వక్ఫ్ సవరణ బిల్లు-2025 ఎట్టకేలకు పార్లమెంటు ఆమోదం పొందడంతో ప్రధాని మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రక ఆవశ్యకత ఉన్న బిల్లు అని తెలిపారు. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతో పాటు- అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాల నడుమ ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించాయి. తొలుత బుధవారం సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఆమోదించగా, గురువారం కూడా రాజ్యసభలో 12 గంటల పాటు చర్చించిన తరవాత బిల్లు ఆమోదం పొందింది. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ఇదో చరిత్రాత్మక మలుపు అని హర్షం వ్యక్తంచేశారు. కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన.. తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు. వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని పేర్కొన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా వక్ఫ్ వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత లోపించాయి. ముఖ్యంగా ముస్లిం మహిళలు, పేద ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసింది. ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం లభించడంతో వారి హక్కులకు భద్రత లభించినట్లయ్యింది. ఈ బిల్లుతో ఇప్పుడు సామాజిక న్యాయం జరిగే ఓ ఆధునిక యుగంలోకి మనం ప్రవేశిస్తున్నాం. ప్రతి పౌరుడి గౌరవానికి ప్రాధాన్యం ఇవ్వడానికి మేం కట్టు-బడి ఉన్నాం. ఇదే మార్గంలో పయనిస్తూ బలమైన, సమ్మిళిత భారత్‌ను కలిసి నిర్మిద్దామని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బిమ్‌స్టెక్ సదస్సు నిమిత్తం థాయ్‌లాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించారు. వక్ఫ్ సవరణ బిల్లు, ముసల్మాన్ వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం ఓ చరిత్రాత్మక మలుపు అని పేర్కొన్నారు. సామాజిక,ఆర్థిక న్యాయం, పారదర్శకత, సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం అని అభివర్ణించారు. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులు, చర్చల్లో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపారు. ఇందులో సవరణల కోసం పార్లమెంటరీ కమిటీకి తమ విలువైన సూచనలు పంపిన పౌరులకు ప్రత్యేక ధన్యవాదాలని ప్రధాని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. సుదీర్ఘ చర్చ తర్వాత బుధవారం లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లు, 'ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహార) బిల్లు'కు.. గురువారం రాజ్యసభ కూడా ఆమోదముద్ర వేసింది. ఇక, రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది. అక్కడ ఆమోదం పొందిన తర్వాత చట్టంగా మారనుంది. వక్ఫ్ బిల్లు పేరును...యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్ ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ బిల్లుగా (ఉమీద్-యుఎంఈఈడీ)గా ప్రభుత్వం పేర్కొంది.

# బీజేఎంసీ కాళికా నగర్ కాలనీలో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు





గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాళికానగర్ కాలనీలో గల శ్రీ హనుమాన్ దేవాలయంలో రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలను సీతారాముల కళ్యాణం శోభాయమానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు తండలుగా కదిలివచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐదువేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో సీతాదేవి తరపున నుండి బొర్రా అభిలాష్ ముదిరాజ్, దంపతులు శ్రీరాముని తరపున దంతరమని ప్రవీణ్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారి వివిధ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్దలు గోపాల్ ముదిరాజు, మాజీ సర్పంచ్ హరికృష్ణ, సందీప్ ముదిరాజ్, భాస్కర్, సంపత్ గౌడ్, చందు, ప్రకాష్, అశోక్ రెడ్డి, అజయ్, సతీష్, కావలి పాండు, మధుసూదన్ రెడ్డి, యాదయ్య, భూమయ్య, తేజ, మహేష్, ప్రశాంత్, సంతోష్, శశి, యువకులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్ కాలనీలో సీత రాముల కళ్యాణ మహోత్సవంలో వాడిబియ్యం అన్నదాన కార్యక్రమం

గండిపేట్: (క్రైమ్ మిర్రర్) సీత రాముల కళ్యాణం మహోత్సవంలో భాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధి లోని మార్కండేయ నగర్ కాలనీలో సీతారాముల వారికీ భక్తులు వాడిబియ్యం సమర్పించారు. సోమవారం శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం లో సీత రాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న ప్రసాదాం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ: ఈ పవిత్రమైన సందర్భంలో భాగంగా సీత రాముల కళ్యాణం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం చాలా ఆనందదాయకం. కాలనీవాసులు యువకులు మహిళలు భక్తుల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం విజయవంతం జరిగిందన్నారు. శ్రీ సీతారాముల ఆశీర్వాదాలు అందుకోవడం ద్వారా మనసులో శాంతి, ఆనందం నింపుకోగలుగుతాము. వాడిబియ్యం సమర్పణతో భక్తులు తమ భక్తిని, ఆప్యాయతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. దేవాలయ కమిటీ తరపున ఈ విధంగా అన్ని కార్యక్రమాలను సాఫీగా నిర్వహించేందుకు మేము ఎప్పటికప్పుడు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ప్రతినిధులు, స్థానికులు, మహిళా లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.





# గంగమ్మ ఆశీస్సులతో ప్రజలు సుభిష్టంగా ఉండాలి

మాచనపల్లి యాదవుల ఆద్వర్యంలో తానంచర్ల గంగమ్మ తల్లి దీప్తిపూజ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భారీ వర్షాలకు ప్రహరీ గోడ కూలిపోవడంతో మాచనపల్లి యాదవుల అభ్యర్థన మేరకు ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టామని అన్నారు. గంగ భవాని ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారులు యాసారపు లింగయ్య, వేల్పుల లింగయ్య, బొల్క లింగయ్య బండపల్లి సాగర్, గాజుల వెంకటయ్య యువజన కాంగ్రెస్ అద్యక్షులు పసుల అశోక్ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్ యాదవ సంఘం నాయకులు బొల్క గంగయ్య,వేల్పుల లింగయ్య, వీరబొయిన వెంకన్న, బొల్క మల్లయ్య,వేల్పుల నర్సయ్య, బొల్క సందీప్, వీరబొయిన పెద్ద యర్రయ్య,బొల్క అవిలయ్య, మట్టిపల్లి సందీప్, వీరబొయిన గంగాధర్, బొల్క నవీన్, వేల్పుల ఉప్పలయ్య, గుండాల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన అంతటి పారిజాత నరసింహ గౌడ్

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన బుట్టి కృష్ణయ్య అనారోగ్యంతో నిన్న మధ్యాహ్నం మృతి చెందారు ఈ విషయం తెలుసుకొని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసీ 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ అధ్యక్షులు టేకుల అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు జనగాం సత్యనారాయణ, మాజీ వార్డ్ సభ్యులు అంతటి రాజు, కాటం సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి శంకరయ్య, రూపని ఎల్లయ్య, ముడుపు యాదిరెడ్డి, దొండ యాదయ్య, వట్టిపల్లి మల్లేష్, దేశ బోయిన మల్లేష్ యాదవ్, మంకాల లింగస్వామి,నోముల రాము, అంశల శ్రవణ్ కుమార్, దేవి రెడ్డి లింగారెడ్డి, కూరాకుల సురేష్, గోలి మహేష్, చిరుగొని శ్రీశైలం, చెరుకు శ్రీకాంత్, గోలి సురేష్, వడ్డేపల్లి శివ ప్రసాద్, వెన్నపూసల శ్రీశైలం, గుర్రం అంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు అరూరి శివ కుమార్, బైకానీ స్వామి యాదవ్ పాల్గొన్నారు



# పేదల ఆకలి తీర్చే పథకం సన్న బియ్యం పథకం.

## కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి -

కోదాడ : ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో సన్న బియ్యం లబ్ధిదారుడు షేక్ యాకుబ్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇంట్లో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు కోదాడ నియోజకవర్గ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రైతులు, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ఎన్నో పథకాలను తీసుకువచ్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. రైతు భరోసా, బోనస్ పథకాలతోపాటు దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకం అమలు చేసి ఉచిత బస్సు, ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్ వంటి పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ డిసిసి ఉపాధ్యక్షులు పారా సీతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, పాలూరి సత్యనారాయణ,గుండెల సూర్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ యడవెల్లి బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రుచి రెస్టారెంట్ ఘన ప్రారంభం





కోదాడ : ఏప్రిల్ 07 (క్రైమ్ మిర్రర్): కోదాడ పట్టణంలో హుజూర్నగర్ రోడ్డులో నూతనంగా ప్రారంభమైన రుచి రెస్టారెంట్ ను పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు లు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. కోదాడ పట్టణం అన్ని వ్యాపార రంగాలలో రాణించడం అభినందనీయం అన్నారు. హైదరాబాదు నుండి విజయవాడకు జాతీయ రహదారి ఆనుకొని కోదాడ ప్రాంతం ఉండడంతో అనేక మంది వాహనదారులు పట్టణ ప్రజలు తరచూ హెూటల్ రెస్టారెంట్లకు వస్తుంటారని ఆక్రమంలోని రెస్టారెంట్లను సైతం నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు ఓరుగంటి శ్రీను, బండారు సాంబశివరావును ప్రత్యేకంగా ఆయన అభినందించారు. ప్రజలకు నాణ్యత కలిగిన రుచికరమైన భోజనం అందించాలని కోరారు. వ్యాపారం దినదినా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు వెంపటి మధు, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తోకటి రేఖకు చెక్కు అందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్ : (క్రైమ్ మిర్రర్ )మణికొండ మున్సిపాలిటీ మణికొండ శివాజినగర్ కాలనీకి చెందిన తోకటి రేఖ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రి చికిత్స పొందిన విషయం తెలిసిందే. ఆస్పత్రి ఖర్చులు భరించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసిన రేఖకు సీఎం ఆర్ఎస్ఎస్ చెక్కు మంజూరయ్యింది. ఈ సహాయం ద్వారా బాధితురాలు తదుపరి చికిత్స కోసం ఆర్థికంగా సహాయం పొందగలుగుతారని ఆశిస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బాధితురాలికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్ రామకృష్ణారెడ్డి, యాలాల లావణ్య నరేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మి, నాయకులు శ్రీరాములు, శివగంగా, గంగాధర్, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ





నూతనకల్ (క్రైమ్ మిర్రర్): మండల పరిధిలోని కొత్త తండ కు చెందిన గుగులోతు మణికుమార్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జేన్నారెడ్డి వివేక్ రెడ్డి సోమవారం అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఆపద సమయంలో సీఎం రిలీఫ్ బాధితులకు ఆసరాగా ఉపయోగపడు తుందని అన్నారు. ఈనాటి గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు శ్రీను,యాస సోమిరెడ్డి,మస్కపురం వెంకన్న,మొల్గూరి వెంకన్న,కాసోజు ఉపేందర్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారాముల కల్యాణ వేడుకలు

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : నార్సింగి హనుమాన్ దేవాలయంలో సీతారాముల వారి



కళ్యాణం వైభవంగా నిర్వహించారు. బిక్షపతి, పద్మ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ పూజలో మాజీ కౌన్సిలర్ ఉషారాణి, మాజీ సర్పంచ్ ప్రసన్న అశోక్ యాదవ్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చూడాలని స్వామివారిని వేడుకున్నారు. నార్సింగి గ్రామంతో పాటు స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన శంకర్ నాయక్



**అభినందనలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు**

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన కె. శంకర్ నాయక్ రాష్ట్ర శాసన మండలికి ఎమ్మెల్సీగా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు.



ఎమ్మెల్యేల కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయనకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హైదరాబాద్‌లోని శాసనమండలి చైర్మన్ ఛాంబర్లో ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ శంకర్ నాయక్‌కు అభినందనలు తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.

# రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

## మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ : జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని, తద్వారా ప్రాణదాతలు కావాలని మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత అపోహాలు మాని రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద జనయేత్రి జాతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. డిఎస్పి రక్తదాతలకు అభినందనలు తెలిపి మాట్లాడుతూ జిల్లాలో రక్తం కొరతను అధిగమించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చరు. జిల్లాలో ఎనీమియా, తలసేమియా, సికిల్‌సెల్ వంటి సమస్యలున్నాయని,మీ అత్యవసర సమయాల్లో రక్తాన్ని అందించేందుకు సరిపడా నిల్వలు లేవని అన్నారు. జిల్లాలో రక్తకొరత తీరాలంటే అపోహాలు విడనాడి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరంలో సుమారు 40 మంది రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. రక్తదాన కార్యక్రమంలో పురుషులతో పాటు మహిళలు పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ప్రసంశాపత్రాలు అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మునీర్ అహ్మద్ కు జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ ఫౌండేషన్ కార్యాలయానికి చేరుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తానని



హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ పీజీ కళాశాలల అధినేత ఆనుముల మధుసూదన్ రెడ్డి, ఫౌండేషన్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్, డాక్టర్ బాలాజీ, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ ఖాన్, నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి, రాష్ట్ర స్టీరింగ్ కమిటీ మెంబర్ దయాకర్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు చూపించి వాహనాలు తీసుకెళ్ళాలి.

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**క్రైమ్ మిర్రర్, ఉమ్మడి నల్గొండ బ్యూరో :** జిల్లా లోనీ వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు సందర్భాల్లో Unclaimed/ Abandoned Vehicles% కింద కేసులు నమోదు అయిన 14 ద్వి చక్ర వాహనాలు జిల్లా పోలీస్ కార్యాలయానికి తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించిన వాహన యజమానులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వాహన డాక్యుమెంట్లు చూపించుకుని తమ యొక్క వాహనాలను తీసుకు వెళ్ళాలని ఆయన పేర్కొన్నారు. లేని యెడల 6 నెలల కాల వ్యవధిలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి బహిరంగ వేలం వేయబడతాయని ఆ ప్రకటనలో తెలిపారు. కేసులు నమోదైన 14 వాహనాల యొక్క పూర్తి వివరాలను జిల్లా అధికారిక ఫేస్ బుక్, ట్విట్టర్ లో పొందుపర్చినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే పూర్తి వివరాల కోసం ఈ క్రింద పేర్కొనబడిన ట్రాన్స్ పోర్ట్ అధికారి ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో సూచించారు. సంప్రదించాల్సిన అధికారి మరియు ఫోన్ నెంబర్ : మోటర్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ సూరప్ప నాయుడు, ఫోన్ నంబర్ 8712670170.

# మహిళలను మోసం చేసిన జేఎల్ఎం షాపింగ్ మాల్ పై చర్యలు తీసుకోవాలి...!

## తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గణపురం శ్రీనివాస్...!

## కలెక్టర్..ఎస్పీ..మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తొమ్మిది రూపాయలకే చీర అంటూ మహిళలను మోసం చేసిన జేఎల్ఎం షాపింగ్ మాల్ పై చర్యలు తీసుకోవాలని తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు గణపురం శ్రీనివాస్ అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్,ఎస్పీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కు తీన్మార్ మల్లన్న టీం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఘనపురం శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈనెల నాలుగోవ తేదీన వికారాబాద్ పట్టణంలో ప్రారంభమైన జేఎల్ఎం షాపింగ్ మాల్ తొమ్మిది రూపాయలకే చీర అంటూ మహిళలను మోసపూరితమైన ప్రకటన చేయడం జరిగిందని ఆరోపించారు. ఆ ఒక్క రోజు మహిళలు ఉపాధి వదిలేసి ప్రకటన చూసి వికారాబాద్ పట్టణంలో జేఎల్ఎం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి రావడం జరిగింది. తొమ్మిది రూపాయల చీర ఇవ్వకుండా మహిళలను మోసం చేయడం సరైన పద్ధతి కాదని ఇట్టి ఘటనపై జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ, దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి మహిళలను మోసం చేసిన మాల్ పై చర్యలు తీసుకోవాలని వారిని కోరినట్లు చెప్పారు.

# శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

గండిపేట్, (క్రైమ్ మిర్రర్) : శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలను యువ నాయకుడు రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి వివిధ కాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కార్తీక్ రెడ్డికి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ ఎస్ వెంకటేష్, ఎన్ రాము యాదవ్, మైసిరెడ్డి, రాజేష్ యాదవ్, రాజు, అరుణ్ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, మహేష్, ఈశ్వర్, వెంకటేష్, ఉప్పల్ శీను,

జగన్, శంకర్, సురేష్, గోపాల్ నాయక్, సోమ సందీప్, రవి కిషోర్, రాజ్ కుమార్, కార్తీక్ ముదిరాజ్, భాస్కర్ నేత, సునీల్, రామకృష్ణ, నరేష్, మల్లేష్ నేత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# మాధవి నగర్ కాలనీలో శ్రీ రామనవమి మహోత్సవాలు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** సీతా రాముల వారి మహోత్సవాలు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాధవి నగర్ కాలనీలో శ్రీరామనవమి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మాధవి నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాముడు యాదవ్ దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రుల వారి కళ్యాణ మహోత్సవ అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్బంగా వి.రాముడు యాదవ్ మాట్లాడుతూ.. శ్రీ సీతారామచంద్రుల వారు కలియుగ పురుషుడిగా అవతరించి, తాను నమ్మిన సిద్ధాంతం కోసం నీతి, న్యాయం, ధర్మం, కరుణ, ప్రేమ అనే అస్త్రాలతో కలియుగంలో అడుగడుగున ప్రతీ సందర్భంలో ఒక సందేశాన్ని, నీతిని అందించిన శ్రీ సీతారాముల వారి చరిత్ర అత్యంత అద్వితీయమైన ఘట్టమని, సృష్టిలో ఉన్న అత్యంత పవిత్రమైన, శక్తివంతమైన నామాలలో రామ నామం ఒకటని, వాటిని విని, జపించి, శ్రీరాముల వారి కీర్తిని మరింత పెంచి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలియజేస్తూ, మాధవినగర్ మరియు చుట్టుపక్కన ఉన్న కాలనీ వాసులందరూ భక్తిశ్రద్ధలతో భారీ ఎత్తున పాల్గొన్నందుకు వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా విజయవంతం చేసిన మాధవినగర్ ఉత్సవ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ వచ్చే సంవత్సరం నాటికి శ్రీ కోదండ రామాలయం నిర్మాణం పూర్తి చేస్తామని కమిటీ సభ్యుల సమక్షంలో నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. మాధవినగర్, ఇతరకాలనీ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, మాధవి నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ లు వినియోగించుకోవాలి

## కాంగ్రెస్ కార్యదర్శి మైలారం కుమార్



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** సీఎం రిలీఫ్ ఫండ్ లను పేద ప్రజలు వినియోగించుకునేలా తన వంతు చొరవ చూపుతానని కాంగ్రెస్ కార్యదర్శి మైలారం కుమార్ అన్నారు. వట్టినాగులపల్లికి చెందిన రంగోళ్ల పోనమ్మ గారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా రూ.30 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మైలారం కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ప్రజలకు ఎలాంటి అవసరం వచ్చినా నేనున్నానని అభయహస్తం ఇస్తూ నిత్యం ప్రజల కోసం పనిచేస్తానని అన్నారు.



# ప్రజల సౌకర్యార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

## మాజీ కౌన్సిలర్, మైలార్దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ప్రజల సౌకర్యార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్, మైలార్దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ అన్నారు. కాటేదాన్ చౌరస్తాలో గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరుపయోగంగా మారిందని, ప్రజలకు వినియోగపడే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాటేదాన్‌లోని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. కాటేదాన్ స్వప్న టాకీస్ దగ్గర యూటర్న్ ఉన్న చోట ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిరుపయోగంగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ దేనికి పనికి రాకుండా నిర్మించినట్లు తెలిపారు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఆగమేఘాల మీద స్వయంగా వచ్చి ప్రారంభించారని, ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ అసాంఘిక శక్తులకు నిలయంగా మారిందని వివరించారు. తాగుబోతులకు అడ్డగా మారిందని, కోట్ల రూపాయల కార్పొరేషన్ నిధులతో నిర్మించిన ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ప్రజాధనాన్ని వృధాగా చేశారన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోనే నివాసముంటున్న కార్పొరేటర్ గాని, ఎమ్మెల్యే గాని ఉన్నత అధికారులు అవగాహన లేకుండా వేసినట్లు వివరించారు. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి జిల్లా పరిషత్ హై స్కూల్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ ముందు వేసినట్లయితే మరి చదువుకున్న పిల్లలకు పాదాచారులకు ఉపయోగకరంగా ఉండేదని, అక్కడ కొంత మంది యాక్సిడెంట్ కారణంగా ప్రాణాలు విడిచి చనిపోవడం జరిగిందని తెలిపారు. మరికొందరు వైకల్యం పాలైనట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సాయిబాబా నగర్ వద్ద, మార్కండేయ నగర్ బాబుల రెడ్డి నగర్ వద్ద గాని, మైలార్ దేవ్ పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ ముందు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వేస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, రాము యాదవ్, రమేష్ ముదిరాజ్, మైసి రెడ్డి, రాఘవేందర్ యాదవ్, ఎల్ రాజు, అరుణ్ ముదిరాజ్, రాజు, ఉప్పల్ శ్రీను, సురేష్ ముదిరాజ్, వెంకటరమణ, భగవాన్ దాస్, బాలరాజ్ యాదవ్, అశోక్ కుమార్, కార్తీక్ ముదిరాజ్, క్రాంతి, రాజ్ కుమార్, సునీల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఉత్సవమూర్తులకు చక్రతీర్థ స్నానం



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డులో ఉన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈనెల 5వ తేది నుండి ప్రారంభమైన శ్రీ సీతారాముల కళ్యాణ ఉత్సవ కార్యక్రమాలు సోమవారం ఉదయం శ్రీ సీతారామ లక్ష్మణ హనుమంతుల ఉత్సవమూర్తుల చక్రతీర్థ స్నానంతో ఉత్సవ పరిసమాప్తి జరిగిందని దేవాలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ మంత్రోచ్ఛారణల మధ్య దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్ లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ... గత 20 రోజుల నుండి పూర్తిస్థాయిలో దేవాలయ కమిటీ సభ్యులు శ్రమించి శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు దాతల సహకారంతో, పట్టణ ప్రముఖుల సహకారంతో నిర్వహించిన సందర్భంలో భక్తుల నుండి విశేష స్పందన అనుకున్న దానికంటే వేలాదిగా భక్తులు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి రావడం చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. సహకరించిన దాతలకు, నాయకులకు, కమిటీ మెంబర్లకు, భక్తులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులను ఆహ్వానించిన వెంటనే కార్యక్రమానికి రావడం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ కమిటీ తరఫున దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. త్వరలోనే శ్రీ సీతారాముల ఒడిబియ్యం దేవాలయంలో వండటం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# సామాన్యుల నెత్తిన గుదిబండ.. పెరిగిన ఎక్సైజ్.. గ్యాస్ సిలిండర్ల ధర..

## సామాన్యుడిపై బాదుడే.. మరోసారి పెరిగిన గ్యాస్ సిలిండర్ల ధర..

## బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు: ఉప్పు కృష్ణ



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: సామాన్యుడిపై అధిక ధరల పెంపు తో సామాన్యుల నడ్డివిరుస్తున్న కేంద్రం తాజాగా గ్యాస్ ధరను కూడా పెంచింది. గృహవినియోగ సిలిండర్ లేదా ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.50 పెంచుతున్నట్లు కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ సోమవారం ప్రకటించారు. సాధారణ వినియోగదారులతో పాటు ఉజ్వల పథకానికి కూడా ఈ ధర వర్తిసుందని పేర్కొన్నారు. దీంతో ఒక్కో సిలిండర్‌పై వినియోగదారులు రూ. 50 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది అని అన్నారు. రూ.803గా ఉన్న 14.2 కేజీల ఎల్‌పిజి సిలిండర్.. ధర పెంపుతో రూ.853కి చేరింది. ఉజ్వల్ పథకం కింద రూ.503కి లభించే సిలిండర్ రూ.553కి చేరనుంది. పెట్రోల్, డీజిల్‌పై కూడా లీటరుకి రూ. 2 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని పెంచుతున్నట్లు కేంద్రం సోమవారం ప్రకటించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ డ్యూటీలు పెంచి డీజిల్, పెట్రోల్ ధరలతో పాటు ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ పై 50రూపాయలు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఉప్పు కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ పాలన సామాన్యుడి నడ్డి విరిచేలాగా ఉందని ధరల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఒకలాగా ఎన్నికల తర్వాత ఒకలాగా కేంద్ర ప్రభుత్వం వివరిస్తుందని వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రూపాయి తగ్గించి ఎన్నికలు ముగిసిన తర్వాత ఐదు రూపాయలు పెంచి ప్రజలపై భారం మోపుతుందని గుర్తు చేశారు . ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టాక్సీలా గురించి ధరల పెంపు గురించి అడ్డగోలుగా మాట్లాడిన రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు కేంద్రం ప్రభుత్వం ఏదైతే ధరలు పెంచిందో ఆ భారాన్ని మొత్తం కూడా రాష్ట్ర ప్రభుత్వం భరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలపై మోపుతున్న భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకోవడం జరిగింది. అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా పోటీ చంద్రయ్య, ఉపాధ్యక్షులుగా బోరింగ్ నర్సింలు, ఎర్రం మైబు, ప్రధాన కార్యదర్శిగా ఎర్రం శ్రీనివాస్, కోశాధికారిగా ఎర్రం మల్లేష్, సంయుక్త కార్యదర్శులుగా బోరింగ్ శ్రీనివాస్ ఎర్రం రాములు, గేమ్స్ సెక్రటరీగా పోతగల మల్లేష్, కమిటీ సభ్యులుగా పోటీ శ్రీనివాస్ ఎర్రం యాదయ్య ఎర్రం శ్రీనివాస్ ఎర్రం ఆంజనేయులు ఎర్రం మల్లేష్ సోషల్ మీడియా కన్వీనర్ గా ఎర్రం జానయ్యను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులుగా ఎర్రం బాలకిష్టయ్య ఎర్రం రాములు. రహదారులుగా పోటీ నరసయ్య ఎర్రం వెంకటయ్య ఎర్రం ఆశన్న ఎర్రం నరసింహులు పోటి శ్రీనివాస్, ఎర్రం వెంకటయ్య, ఎర్రం సాయిలు ఎర్రం మొగులయ్య పోటీ వెంకటయ్య, ఎర్రం లక్ష్మయ్య, ఎర్రం వెంకటయ్య, పోటి నర్సింహులు, ఎర్ర మల్లేష్ ఎర్రం వెంకట రాములు ఎర్రం మల్లేష్, పోతగల శివకుమార్, ఎర్రం మొగులయ్య, ఎర్రం సాయిలు, ఎర్రం బాలకృష్ణ ఎర్రం నవీన్ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగాన్ని గౌరవిద్దాం దేశాన్ని కాపాడుకుందాం

### వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: భారత రాజ్యాంగాన్ని గౌరవిద్దాం దేశాన్ని కాపాడుకుందాం అని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి సూచించారు. సోమవారంకుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలియజేస్తారు. కుల్కచర్ల మండలంలోని బండవెల్కిచర్ల, బొమ్మిరెడ్డి పల్లి,గ్రామాలలో జై భీమ్,జై బాపు, జై సవిదాన్ కార్యక్రమంలో వారు మాట్లాడుతు దేశంలోని బిజెపి పార్టీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే విధంగా ప్రయత్నాలు చేస్తుందని దానిని ప్రజలందరూ తిప్పి కొట్టాలని వారు తెలిపారు. కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు దేశం శాంతియుతంగా ఉందంటే దానికి రాజ్యాంగం ముఖ్య కారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు బొలసాని భీం రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, బ్లాక్ అధ్యక్షులు కర్రే భరత్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పాంబండ ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీమతి సత్య హరిచంద్ర,మాజీ మండల అధ్యక్షులు పెంట మీది వెంకటయ్య , సీనియర్ నాయకులు ఎస్.కృష్ణారెడ్డి, రవీందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్,రఘునాథ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆనందం, గడ్డం వెంకటయ్య , మోర వెంకటయ్య ,బచ్చి రెడ్డి, మహేష్,అమృత, ఎల్లయ్య,కే. వెంకటయ్య, డి.బాబు,సి జంగయ్య,భాస్కర్,కే.శ్రీనివాస్, పి.బాలకృష్ణ, రామచందర్,ఎ. కృష్ణయ్య, కృష్ణయ్య,రాములు, భరత్ రెడ్డి, మాజీ సర్పంచ్.కృష్ణయ్య, మొగులయ్య,ప్రభాకర్,వెంకట్రాములు శ్రీనివాస్,డి.వెంకట్,కే. భాను, ఎన్. మురళి,డి. గణేష్,కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్: మన ఆలోచన సాధన సమితి ఆవిర్భావ సభ

### బీసీ ఉద్యమంలో నవశకం మన ఆలోచన సాధన సమితి

### బీసీల రాజ్యాధికారమే లక్ష్యం

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు (ఎం ఏ ఎస్ ఎస్) అధ్యక్షతన 2025 ఏప్రిల్ 15న, సాయంత్రం 4 గంటలకు, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో నాయకులు రమణగోని శంకర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్ ఆధ్వర్యంలో మన ఆలోచన సాధన సమితి (ఎం ఏ ఎస్ ఎస్) వాల్ పోస్టర్స్, స్టిక్కర్స్, కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీసీ లు, రాజకీయంగా, ఆర్థికంగా, అన్ని రంగాలలో వెనుకకు నెట్టివేయడం జరిగిందని, రాష్ట్రంలో సగభాగమైన బీసీ లు కుల వృత్తుల మీద ఆధారపడిన బీసీ కులాలు, ఉనికి ప్రశ్నార్థకమైన భవిష్యత్ వెరసి, మన ఆలోచన రూపంలో తెలంగాణ సమాజం ముందుకు వస్తుంది అని, సగటు మనిషి ప్రయాణం ఒక్క అడుగుతో మొదలవుతుందని అన్నారు. ఏప్రిల్ 15న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అడుగులో అడుగు వేసి మన ఆలోచన సాధన సమితి చైతన్యంతో బీసీ ఉద్యమంలో నవశకాన్ని ఆవిష్కరించుకుందామని తెలంగాణ సమాజం ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన వ్యవస్థాపక సభ్యులు గోద మల్లికార్జున్ గౌడ్, వడ్డేపల్లి దశరథ సాగర్, దుదుకు గోవర్ధన్ నేత, గట్టు మొగులయ్య, తెలంగాణ యాదవ సంఘం వైస్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాస్ యాదవ్, జెల్ల రమేష్, ఉప్పాగుల నాగరాజు గౌడ్, గోద పెద్ద లింగస్వామి గౌడ్, జిట్టా జనార్దన్ యాదవ్, మునుకుంట్ల శివ గౌడ్, రావుల శంకర్ రజక, రావుల మల్లేష్ రజక, బీసీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ రూరల్ అధ్యక్షుడిగా నియమితులైన రాజగోపాల్ గౌడ్ ను రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి పసుపుల సందీప్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో హరికిషన్ జి, రజినీకాంత్ గుప్తా, మల్లేష్ చారి, సుధాకర్ రెడ్డి, విజయ్ యాదవ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గండిపేట్, (క్రైమ్ మిర్రర్)

# అనారోగ్యంతో మనస్థాపానికి గురై యువతి ఆత్మహత్య



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** అనారోగ్యంతో మనస్థాపానికి గురై యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌటుప్పల్ పట్టణ కేంద్రం రాంనగర్ లో చోటుచేసుకుంది. చౌటుప్పల్ పట్టణ సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని రాంనగర్ కు చెందిన గుండ్ల రామచంద్రయ్య వృత్తిరీత్యా పండ్ల వ్యాపారి అతను పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రామచంద్రయ్య తెలిపిన వివరాలు ప్రకారం తనకు ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె అయినటువంటి గుండ్ల మౌనిక (25), గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపారు.

ఈనెల 7న ఇంట్లో ఎవరూ లేని సమయంలో సోమవారం మధ్యాహ్నం ఇంట్లో హాల్ లోని సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. మృతురాలి తండ్రి గుండ్ల రామచంద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

# ఎమ్మెల్సీ సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన పల్లె శేఖర్ రెడ్డి



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** నెల్లికంటి సత్యం శాసనమండలి సభ్యులుగా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శాసనమండలిలో ఎమ్మెల్సీ సత్యం ను, సిపిఐ జాతీయ సమితి సభ్యులు మాజీ శాసనసభ్యులు పల్ల వెంకట్ రెడ్డి లను చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్, పగిళ్ళ మోహన్ రెడ్డి, టంగుటూరి రాములు, రొండి నరసింహ, కొండూరు వెంకటేష్, పాసు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం

### చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పట్టి అశోక్ కుమార్




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: నీరు పేదల కడుపు నింపేందుకే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది అని చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిగి నియోజకవర్గ ఎంఎల్ఏ డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండలంలోని మక్తా వెంకటాపూర్ గ్రామంలో సోమవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కోడూరు మండల రెవెన్యూ అధికారి ప్రభువులు,ఉమ్మడి కుల్కచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ రెడ్డి,చౌడాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజీరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జె వెంకట్,రామ రావు,లాలూ,సూర్య నాయక్ సంతోష్,గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇషాంత్‌పై జరిమానా

హైదరాబాద్: గుజరాత్ టైటాన్స్ సీనియర్ పేసర్ ఇషాంత్‌శర్మపై జరిమానా పడింది. ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన కారణంగా ఇషాంత్ మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తున్నట్లు ఐపీఎల్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఐపీఎల్ ప్రవర్తనా నియామవళి లెవల్-1 తప్పిదం ఆర్టికల్ 2.2 అనుసరించి ఇషాంత్‌పై జరిమానా వేసినట్లు లీగ్ వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లాడిన ఇషాంత్ ఒక వికెట్ తీసి 107 పరుగులిచ్చుకున్నాడు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన పరిగి శాసనసభ్యులు: రామ్మోహన్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో శివ్వని లక్ష్మయ్య అకాల మరణం చెందారు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని పరిగి ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నంటు ఉంటుందని భరోసా కల్పిస్తూ, వారి కుమారుడు చంద్రమౌళి అంతక్రియలకు నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మూడవత్ రవీందర్ నాయక్ ,శ్రీ శివాని బాబాయ్య ,డి. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ మహానగరంలో మాయమవుతున్న మహేశ్వరం

**మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపేంతవరకు పోరాటం ఆగదు౹ జె ఏ సి**

**400 బైకులతో కలెక్టర్‌ఆఫీస్ కి బయలుదేరిన ఫీచర్ సిటీ బాధితులు**

**కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందచేసిన జె ఏ సి నాయకులు**



మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం మండలంలో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గత కొన్ని రోజులుగా ఉద్యమ కార్యక్రమాలు జరుగుచున్నవి. మహేశ్వరం పేరు పెట్టుకొని మహేశ్వరాన్నె ఫ్యూచర్ సిటీలో కలుపాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు ఫ్యూచర్ సిటీ జేఏసీ నాయకులు రోజు రోజుకు పెరుగుతున్న ఫ్యూచర్ సిటీ వివాదం ...ప్రభుత్వం వెంటనే మహేశ్వర మండలంలో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని జె ఏ సీ పిలుపు మేరకు సోమవారం ప్రతి గ్రామం నుండి 50 బైకులలో దాదాపు 400 బైకులతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలితో వచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేశారు . కలెక్టర్ కార్యాలయం ముందుకు బైక్ ర్యాలీ రావడంతో పోలీసులు అడ్డుకున్నారు సామరస్యంగా ర్యాలీతో కలెక్టర్ కార్యాలయానికి వస్తే పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది జెఏసి ఛైర్మన్ రఘుపతి ఆదేశాలతో సద్దు మనిగిన ఉద్రిక్తత. అనంతరం కలెక్టర్ కు నినపత్రాన్ని అందచేశారు . ఈ సందర్భంగా జె ఏ సీ ఛైర్మన్ రఘుపతి మాట్లాడుతూ మహేశ్వరం మండలంలో ఉన్న 33 గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపెంతవరకు జెఏసి పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండలంలోని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆర్‌సీబీ అదుర్స్.. ముంబైపై ఉత్కంఠ విజయం

## కృనాల్ నాలుగు వికెట్లతో విజృంభణ.. కోహ్లీ, రజత్ హాఫ్ సెంచరీలు

ముంబై: ఐపీఎల్‌లో మరో ఉత్కంఠ పోరు అభిమానులను ఊపేసింది. ఫ్యాన్స్‌ను మునివేళ్లపై నిలబెడుతూ ఆఖరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరులో ముంబై ఇండియన్స్‌పై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)దే పైచేయి అయ్యింది. సోమవారం వాంఖడేలో జరిగిన హెూరాహెూరీ పోరులో ఆర్‌సీబీ 12 పరుగుల తేడాతో ముంబైపై అద్భుత విజయం సాధించింది. తొలుత విరాట్ కోహ్లీ(42 బంతుల్లో 67, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), కెప్టెన్ రజత్ పటీదార్ (32 బంతుల్లో 64, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) సమయోచిత ఇన్నింగ్స్‌లకు తోడు ఆఖర్లో జితేశ్ శర్మ (19 బంతుల్లో 40 నాటౌట్, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపులతో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 221 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆర్‌సీబీ బ్యాటర్ల ధాటికి ముంబై బౌలర్లు సొంత వేదికలో ఘోరంగా విఫలమయ్యారు. గాయంతో మూడు నెలల విరామం తర్వాత ఫీల్డ్‌లోకి వచ్చిన బుమ్రా(0/29) వికెట్లు తీయకపోయినా ఆకట్టుకున్నాడు. రికార్డు ఛేదనలో ముంబై 20 ఓవర్లు ముగిసేసరికి 209/9 స్కోరు చేసింది. తిలక్‌వర్మ(56), హార్దిక్ పాండ్యా(42) పోరాడినా ఫలితం లేకపోయింది. కృనాల్ పాండ్యాకు నాలుగు వికెట్లు దక్కాయి.



**ముంబై పోరాడినా:**

కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై ఇన్నింగ్స్ ధాటిగానే మొదలైంది. పవర్ ప్లేలో వేగంగా ఆడట్లేదన్న విమర్శలెదుర్కున్న రోహిత్ (9 బంతుల్లో 17, 2 ఫోర్లు, 1 సిక్స్).. 6, 4, 4తో ఇన్నింగ్స్‌ను జోష్‌తోనే ఆరంభించాడు. యష్ దయాల్ రెండో ఓవర్లో రెండు బౌండరీలు సాధించిన హిట్‌మ్యాన్.. ఇన్‌స్వింగర్‌గా వేసిన నాలుగో బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. భువీ బౌలింగ్‌లో రెండు ఫోర్లు కొట్టిన రికెల్టన్ (17).. హెజిల్‌వుడ్ ఓవర్లో వికెట్ల ముందు బలయ్యాడు. ఈ క్రమంలో విల్ జాక్స్ (18 బంతుల్లో 22, 2 ఫోర్లు, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (26 బంతుల్లో 28, 5 ఫోర్లు) ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించారు. మూడో వికెట్‌కు ఈ జోడీ 41 పరుగులు జతచేసింది. కానీ ఆశించిన స్థాయిలో వేగంగా ఆడకపోయిన ఈ ద్వయం రెండు ఓవర్ల వ్యవధిలో పెవిలియన్ చేరింది. చివరి 8 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 124 పరుగులు అవసరమనగా%ౌ% సుయాన్ష్ 13వ ఓవర్లో తిలక్ 6, 4, 4 తో 17 పరుగులు రాబట్టాడు. హెజిల్‌వుడ్ మరుసటి ఓవర్లో హార్దిక్.. 6, 4, 6, 4 బాదడంతో ముంబైలో గెలుపుపై ఆశలు చిగురించాయి. అదే జోష్‌ను ఆఖరి వరకు కొనసాగించినా కృనాల్ ఒకే ఓవర్లో మూడు వికెట్లు తీసి ముంబైకి ఓటమి వైపు నిలిపాడు.

**కోహ్లీ కేక..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన బెంగళూరుకు మొదటి ఓవర్ రెండో బంతికే తొలి దెబ్బ తగిలింది. తొలి ఓవర్లలో వికెట్లు తీయడం అలవాటుగా మార్చుకున్న ట్రెంట్ బౌల్ట్ (2020 సీజన్ నుంచి ఫస్ట్ ఓవర్లో బౌలింగ్ చేస్తూ అతడు తీసిన వికెట్లు-31).. రెండో బంతికే ఫిల్ సాల్ట్ (4)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. కానీ ఆ ఆనందం ముంబైకి ఎక్కువసేపు నిలువలేదు. పడిక్కల్ (22 బంతుల్లో 37, 2 ఫోర్లు, 3 సిక్సర్లు)తో జతకలిసిన కోహ్లీ.. బెంగళూరు స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు. బౌల్ట్ 3వ ఓవర్లో మూడో బంతికి బ్యాక్‌వర్డ్ స్కేర్ లెగ్ దిశగా పడిక్కల్ భారీ సిక్సర్ బాదాడు. బుమ్రాకు కోహ్లీ సిక్సర్‌తో స్వాగతం పలికాడు. విల్ జాక్స్ 5వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టడంతో 5 ఓవర్లకే ఆర్‌సీబీ స్కోరు 50 పరుగుల మార్కును దాటింది. చాహర్ 6వ ఓవర్లో పడిక్కల్.. 6, 6, 4 బాదడంతో మ్యాచ్‌లో హార్దిక్ మళ్లీ అతడికి బంతినిచ్చే సాహసం చేయలేదు. స్లాగ్‌స్వీప్‌తో సిక్సర్‌గా మలిచిన కోహ్లీ.. 29 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తిచేశాడు. కానీ అదే ఓవర్లో పడిక్కల్ ఔట్ కావడంతో 91 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.

**రజత్, జితేశ్ రచ్చ రచ్చ**

పడిక్కల్ స్థానంలో వచ్చిన సారథి పటీదార్.. క్రీజులో కుదురుకునేదాకా ఆచితూచి ఆడాడు. తానెదుర్కున్న తొలి 10 బంతుల్లో రజత్ చేసినవి 8 పరుగులే. కానీ హార్దిక్ 13వ ఓవర్ నుంచి రజత్ గేర్ మార్చాడు. ఆ ఓవర్లో రెండు బౌండరీలు రాబట్టిన అతడు.. శాంట్నర్ 14వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదాడు. కానీ కోహ్లీ.. హార్దిక్ 15వ ఓవర్లో డీప్ స్కేర్ వద్ద నమకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇదే ఓవర్లో లివింగ్‌స్టన్ బుమ్రా చేతికి చిక్కాడు. కానీ రజత్‌కు జితేశ్ జతకలవడంతో ముంబై బౌలర్లు బెంబేలెత్తిపోయారు. బౌల్ట్ 16వ ఓవర్లో జితేశ్.. 4,6 బాదగా రజత్ ఓ బౌండరీతో 18 పరుగులొచ్చాయి. ఇక హార్దిక్ 17వ ఓవర్లో అయితే ఈ ఇద్దరూ.. 23 పరుగులు పిండుకున్నారు. ఈ ద్వయం ఐదో వికెట్‌కు 27 బంతుల్లోనే 69 పరుగులు జోడించింది. చివరి నాలుగు ఓవర్లలో బెంగళూరు 70 పరుగులు పిండుకుంది.

### కోహ్లీ @13 వేలు

ఈ మ్యాచ్‌లో 17 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్దకు చేరగానే కోహ్లీ టీ20 ఫార్మాట్‌లో 13వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. భారత్ నుంచి ఈ జాబితాలో చోటు దక్కించుకున్న తొలి క్రికెటర్‌గా కోహ్లీ రికార్డులకెక్కాడు. ఈ క్రమంలో కోహ్లీ 9 శతకాలు, 98 అర్ధ సెంచరీలు నమోదు చేయడం విశేషం. 386 ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించిన కోహ్లీ ఓవరాల్‌గా ఐదో స్థానంలో నిలిచాడు. క్రిస్ గేల్ (14,562), అలెక్స్ హేల్స్ (13,610), షోయబ్ మాలిక్ (13,557), కీరన్ పొలార్డ్ (13,537) కోహ్లీ కంటే ముందున్నారు.

**సంక్షిప్త స్కోర్లు:**

**బెంగళూరు:** 20 ఓవర్లలో 221/5 (కోహ్లీ 67, రజత్ 64, బౌల్ట్ 2/57, హార్దిక్ 2/45)

**ముంబై:** 20 ఓవర్లలో 209/9 (తిలక్ 56, హార్దిక్ 42, కృనాల్ 4/45, హాజిల్‌వుడ్ 2/37)..


GHMC GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

hmda Growing Global

TS-bPASS

MAKAM GANGADHAR NETHA

President (GHMC)

Telangana Building Planners Association

E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES

ARCHITECTS • ENGINEERS • SURVEYORS

We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును

డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,

నక్ష ప్లానింగ్ చేయబడును,

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing

భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,

Opp: GHMC Circle Office,

Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595

# గిరిజన విద్యార్థుల అద్భుతం

## 108 సార్లు సూర్య నమస్కారాలతో గిన్నిస్ రికార్డు

## అద్భుతంగా ఉందన్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**అరకు,క్రైమ్ మిర్రం:** అరకు డిగ్రీ కళాశాల వేదికగా సోమవారం మహా సూర్య వందనం కార్యక్రమంగిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకుంది. గిరిజన విద్యార్థులు దీనిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 20 వేల మంది విద్యార్థులు 108 సార్లు సూర్య నమస్కారాలు చేసి ఔరా అనిపించారు. ఈ కార్యక్రమంలో 13 వేల మంది ఆడపిల్లలు పాల్గొనడం విశేషం. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించి వరల్డ్ రికార్డ్ యూనియన్ సంస్థ సర్టిఫై చేయనుంది. సూర్య నమస్కారాల కార్యక్రమంలో పాడేరు డివిజన్‌లోని 60 ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. గత ఐదు నెలల నుంచి విద్యార్థులు సూర్య నమస్కారాల కోసం శిక్షణ తీసుకున్నారు. 200 మంది వ్యాయామ ఉపాధ్యాయులు సూర్య నమస్కారాలను పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ..సూర్య నమస్కారాలు 108 సార్లు చేస్తారంటే ఆశ్చర్యం అనిపిస్తోందని చెప్పారు. అసాధ్యమన్న పనిని గిరిజన విద్యార్థులు సుసాధ్యం చేస్తున్నారని తెలిపారు. 108 సార్లు ఆసనాలు వేయాలంటే ఎంతో ఓపిక కావాలని చెప్పారు. ఆసనాలతో క్రమశిక్షణ, ఓపిక చదువుపై శ్రద్ధ పెరుగుతుందని అన్నారు. మహా సూర్య వందనం గిన్నిస్ బుక్ రికార్డు సాధించాలని తెలిపారు. ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహిస్తున్న అల్లూరి జిల్లా యంత్రాంగానికి మంత్రి గుమ్మడి సంధ్యారాణి ధన్యవాదాలు తెలిపారు. అరకులోని గిరిజన సంక్షేమ వసతి గృహం మైదానంలో ఈ మహా సూర్యవందనం కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సంధ్యా రాణి

# ఉపాధ్యాయుడి ప్రాణాలు తీసిన ధూమపానం

**కోదాడ,క్రైమ్ మిర్రం:** ధూమపానం ఓ ఉపాధ్యాయుడి ప్రాణాలు హరించింది. మద్యం మత్తులో సిగరెట్ వెలిగించిన ఓ ఉపాధ్యాయుడు దానిని ఆర్పివేయకుండా అలాగే నిద్రలోకి జారుకున్నాడు. దీంతో సిగరెట్ వల్ల మంటలు చెలరేగి ఆ ఉపాధ్యాయుడి సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మంగలి తండాకు చెందిన ధరావత్ బాలాజీ (52) నడిగూడెం మండలం చెన్నకేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆయన భార్య ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఉండడంతో మద్యం సేవించారు. సిగరెట్ తాగుతూ మంచంపై ఆరుబయట మంచంపై పడుకున్నారు. మత్తులో నిద్రలోకి జారుకోవడంతో సిగరెట్ మంచం నవారుపై పడి మంటలు చెలరేగాయి. దానికి కూలర్ గాలి తోడవడంతో భారీగా ఎగసిపడ్డాయి. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం, బాలాజీ మద్యం మత్తులో ఉండటంతో శరీరానికి మంటలు అంటుకుని అక్కడికక్కడే మృతిచెందారు. బాలాజీ భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి

### సంతాపం తెలిపిన సీఎం చంద్రబాబు

అమరావతి, ఏప్రిల్7(ఆర్ఎన్ఎ): రోడ్డు ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ మృతి చెందిన సంఘటన సోమవారం చిత్తూరు రహదారి సంబేపల్లె మండలం, ఎర్రగుంట్ల వద్ద చోటుచేసుకుంది. హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ కలెక్టర్ రమాదేవి వాహనం పీలేరు నుంచి రాయచోటి కలెక్టరేట్‌కు రెండుకార్లు ఢీకొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో రమాదేవి మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయలయ్యాయి. ఈ ప్రమాదంలో డిప్యూటీ కలెక్టర్ రమాదేవి ప్రయాణిస్తున్న కారు నుజ్జు నుజ్జు కావడంతో ఆమె కారులో ఇరుక్కున్నారు. అక్కడున్న స్థానికులు పరుపరుగున వచ్చి రమాదేవిని వెలికితీశారు. తీవ్రంగా గాయపడిన ఆమెను రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా రమాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. క్షతగాత్రులు రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న పోలీసులు రమాదేవి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి.. ఆమె కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

## మన ఇల్లు.. మన లోకేష్ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి లోకేష్



**అమరావతి, క్రైమ్ మిర్రం:** మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సంధ్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు. ఈ పట్టాన్ని రిజిస్టర్ చేసుకునే అవకాశం కూడా ఉందని రెండెళ్ల తర్వాత అమ్ముకునే హక్కు ఎన్డీయే ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మంగళగిరి నియోజవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకువెళతానని, ప్రజలు తనప ఉంచిన బాధ్యతను కచ్చితంగా నెరవేరుస్తాన్నారు. స్వచ్ఛందంగా సేవ చేసేందుకే కుటమి ప్రభుత్వం మీ ముందుకు వచ్చిందని, వెయ్యి కోట్ల రూపాయల ఆస్తిని ఒక రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఇస్తున్నామని, మీకు ఏ సమస్య ఉన్న తమ ఇంటి తలుపు తట్టండి .. 24 గంటలు అందుబాటులో ఉంటానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. కాగా బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.1,000 కోట్ల విలువైన ఆస్తులపై పేదలకు శాశ్వత హక్కును కల్పిస్తూ నివేశన పట్టాలను పంపిణీ చేస్తున్నామని మంత్రి లోకేష్ అన్నారు. 'మన ఇల్లు- మన లోకేశ్' నినాదంతో పేదలకు పట్టాభిషేకం కార్యక్రమాన్ని మంగళగిరి డాన్ బోస్కో ఉన్నత పాఠశాల వద్ద మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు షెడ్యూల్‌లో భాగంగా మొత్తం 546 మందికి నివేశన పట్టాలను లోకేశ్ తన స్వహస్తాలతో పంపిణీ చేశారు. వారందరికీ నూతన వస్త్రాలను అందజేసి లబ్ధిదారుల కుటుంబాలతో కలసి ఫొటోలను దిగారు.

# సుప్రీంలో మిథున్ రెడ్డికి ఊరట

### తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయవద్దు

### పోలీసులకు సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ, క్రైమ్ మిర్రం:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది.. మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో ఏపీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది.. మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.. మిథున్ రెడ్డి తరపున వాదనలు వినిపించారు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి.. ఈ పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం విచారణ జరిపింది.. కాగా, మద్యం అమ్మకాలపై సీఐడీ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు మిథున్ రెడ్డి.. కాగా, మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గత నెలలో హైకోర్టును ఆశ్రయించారు మిథున్‌రెడ్డి.. ఆ పిటిషన్‌పై విచారణ సమయంలో సీఐడీ తరుపు న్యాయవాది మద్యం విధానంపై దర్యాప్తు తొలిదశలోనే ఉందని హైకోర్టుకు తెలియజేశారు.. ఎంపీ మిథున్‌రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని చెప్పుకొచ్చారు.. దీంతో, ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది.. మరోవైపు.. మరుసటి రోజునే ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీకి చేరుకున్నాయనే ప్రచారం జరిగిన తరుణంలో.. ఎంపీ మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం.. ఆ పిటిషన్‌పై ఈ రోజు విచారణ జరగడంతో పాటు.. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు..

# 11న ఒంటిమిట్లలో కళ్యాణోత్సవం

### హాజరుకానున్న సిఎం చంద్రబాబు

### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రుల బృందం

**కడప,ఏప్రిల్ క్రైమ్ మిర్రం:** ఒంటిమిట్ట కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో ఈనెల 11న జరిగే కళ్యాణోత్సవానికి రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర మంత్రులు ఒంటిమిట్టలో పర్యటించారు... కడప జిల్లాఒంటిమిట్ట శ్రీరాముల కళ్యాణోత్సవం ఏర్పాట్లపై మంత్రుల బృందం సోమవారం సందర్శించారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో మంత్రుల బృందం రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎమ్మెల్సీ బి.రాంగోపాల్ రెడ్డి, కలెక్టర్ చామకూరి శ్రీధర్ లు పాల్గొన్నారు. వీరికి అర్చకులు టీ-టీ-డీ అధికారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికినారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంటి మిట్ట శ్రీరాముల కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లు-, ఆలయం వద్ద ఏర్పాట్లను మంత్రుల బృందం సమీక్షించి పరిశీలించారు. దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.. దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదిక చేరుకుని అనంతరం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి.. కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశర చేసి సలహాలు, సూచనలు ఇచ్చినారు.. ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11వ తేదీన సీతారాముల కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందని, అందుకు సంబంధించి ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీ-టీ-డీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని మంత్రులు కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలోని ప్రతి ఆలయంలో.. ఆగమ శాస్త్ర ప్రకారం, శాస్త్రోక్తంగా పూజా -కై-ంకర్యాలు నిర్వహించడం జరుగు తోందన్నారు. ప్రతి ఆలయంలో ప్రతి రోజూ దీప దీప నైవేద్యాలు నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అందుకే.. ప్రతి ఆలయంలో దేదీప్యమానంగా పూజలు అందుతున్నా యన్నారు మంత్రి ఆనం.. 12 కెటగిరీలకు చెందిన 121 గ్యాలరీలలోకి వచ్చే దాదాపు 80 వేల మంది భక్తులకు సంతృప్తికరంగా 47,770 ప్యాకెట్ల అన్న ప్రసాదాలు మంచి అంద చేయడం జరిగిందన్నారు. ప్రజా భద్రత కోసం సుమారు 150



కి పైగా సిసి కెమెరాల నిఘా, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ఎ÷-లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు- చేసుకోవడం జరిగిందన్నారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సవిత మాట్లాడుతూ... ముఖ్యంగా కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు- ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటు-వంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా యంత్రాంగం, టీ-టీ-డీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించామన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు గ్యాలరీలను క్రమబద్ధంగా ఏర్పాటు- చేయడం జరిగిందన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చర్యలు చేపట్టామన్నారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా, ఒక మధుర స్మృతిగా భక్తులు గుర్తుంచుకునేలా కల్యాణ వేదిక ప్రాంగణాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా పూర్తి చేయాలన్నారు.

# తోపుదుర్తి సోదరుల వలలో చిక్కకండి

### కుల రాజకీయాలను ప్రోత్సహించడం మానండి

### జగన్ రాప్తాడు పర్యటనపై సునీత ఆగ్రహం



**అనంతపురం, క్రైమ్ మిర్రం:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. రాప్తాడు పర్యటనపై స్పందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత.. సంచలన వ్యాఖ్యలు చేశారు.. మరోసారి తోపుదుర్తి సోదరులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె... జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే రాప్తాడు వైసీపీ టికెట్ బీసీలకు ప్రకటించాలని డిమాండ్ చేశారు.. తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన తప్పుడు మాటలు నమ్మి రాప్తాడులో ఫ్యాక్షన్ రాజకీయాలు చేయొద్దని సూచించారు.. ఇద్దరి మధ్య జరిగిన గొడవను తోపుదుర్తి బ్రదర్స్ రాజకీయం చేస్తున్నారు.. లింగమయ్య మరణంపై మొదటిగా బాధపడిన వ్యక్తిని నేనే.. దాడి చేసిన వ్యక్తుల్ని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కూడా తరలించారు.. బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే. జగన్ మోహన్ రెడ్డి.. లింగమయ్య కుటుంబానికి ఏదైనా సాయం అందించు.. అంతేగాని తోపుదుర్తి బ్రదర్స్ చెప్పిన మాట విని బీసీ కులాల్లో చిచ్చు పెట్టకు.. ఇప్పటికైనా చనిపోయిన లింగమయ్య కుటుంబానికి సాయం చేయడానికి నేను ముందుంటాను అని స్పష్టం చేశారు. జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు.. జగన్‌ని రాకుండా ఆపే దమ్ము, ధైర్యం రెండూ ఉన్నాయి.. ఎక్కిన హెలికాప్టర్ ను దిగకుండా తిరిగి పంపే శక్తి కూడా ఉందన్నారు.. మా కార్యకర్తలు, నాయకులు కూడా అదే కోరుతున్నారు.. కానీ, మాకు సీఎం చంద్రబాబు ఇలాంటి సంస్కృతి నేర్పలేదన్నారు. గతంలో పరిటాల రవి పులివెందులకు వెళ్లినప్పుడు మీరు అడ్డుకున్నారు. వాహనాలు తనిఖీ చేసి.. మూడు వాహనాలకే అనుమతి ఇచ్చారు అని పాత ఘటనను గుర్తుచేశారు.. ఒక చావును రాజకీయం చేయడానికి జగన్ రెడ్డి వస్తున్నాడు.. ఇక్కడ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా బాధిత కుటు-ంబానికి సాయం చేయాలి.. ప్రకాష్ రెడ్డి చెప్పిన మాటలు విని జగన్ వస్తున్నాడు.. బీసీల మీద అంత ప్రేమ ఉంటే.. రాప్తాడు ఇంఛార్జ్‌ని బీసీకి ఇవ్వాలని సలహాఇచ్చారు. టీ-డీపీ నేతలు ఎక్కడా సంయమనం కోల్పోవద్దు.. ఎవరూ సహనం కోల్పోవద్దు అని సూచించారు.

# పోలీసుల విచారణకు హాజరైన ప్రభావతి

**అమరావతి, క్రైమ్ మిర్రం:** గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి పోలీసుల విచారణకు హాజరయ్యారు. సోమవారం ఉదయం విచారణ నిమిత్తం ప్రభావతి ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. అయితే మధ్యాహ్నం విచారణకు హాజరుకావాలని ఎస్పీ దామోదర్ చెప్పారు. దీంతో ఎస్పీ కార్యాలయం నుంచి ప్రభావతి తిరిగి వెళ్లిపోయారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో డాక్టర్ ప్రభావతి ఐదవ నిందితురాలిగా ఉన్నారు. ఈకేసులో రెండు రోజుల పాటు ప్రభావతిని విచారించేందుకు ఎస్పీ దామోదర్ ముందస్తుగా ఆమెకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందుకున్న ప్రభావతి ఈరోజు ఉదయం 10 గంటలకు విచారణకు వచ్చారు. కానీ ఎస్పీ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమంతో పాటు డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ ఉండటంతో ఎస్పీ బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 1:30 గంటకు హాజరుకావాలని ప్రభావతికి పోలీసులు తెలిపారు. దీంతో వెళ్లిపోయిన ప్రభావతి తిరిగి 1:30 గంటలకు విచారణకు రానున్నారు.

## చైనా సుంకాల ప్రభావం: గోల్డ్ రేటు మరింత తగ్గుతుందా?

అమెరికా అధ్యక్షుడు 'డొనాల్డ్ ట్రంప్' ప్రపంచ దేశాలపై సుంకాలను ప్రకటించారు. ఆ తరువాత చైనా.. యూఎస్ఏ మీద 34 శాతం ప్రతీకార సుంకం ప్రకటించింది. దీంతో బంగారం ధర సుమారు రూ. 2,800 లేదా రెండు శాతం తగ్గింది. అమెరికా ప్రతీకార సుంకాల కారణంగా స్టాక్ మార్కెట్ భారీ నష్టాలను చవిచూసింది. ఈ సమయంలోనే బంగారం ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతల కారణంగా గోల్డ్ రేటు మరింత తగ్గే అవకాశం ఉందని కమోడిటీ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అమెరికా, చైనాతో సహా ఇతర దేశాల మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం కారణంగా.. బంగారం ధరల ర్యాలీ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నదని ఎస్ఎస్ వెల్త్‌స్ట్రీట్ వ్యవస్థాపకురాలు 'సుగంధ సచ్‌దేవా' పేర్కొన్నారు. అయితే అమ్మకాలు మాత్రమే స్థిరంగా కొనసాగుతున్నాయి. ఇండియన్ మార్కెట్లో బంగారం ధరలు రూ. 83,100 (22 క్యారెట్ 10 గ్రాముల), రూ. 90,660 (24 క్యారెట్ 10 గ్రాముల) వద్ద ఉన్నాయి. వెండి ధరలు కూడా భారీగానే తగ్గుముఖం పట్టాయి. రాబోయే రోజుల్లో బంగారం ధరలు మరింత తగ్గే సూచనలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.



# ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్... ఆ ముగ్గురికి దిమ్మదిరిగింది!

### వివిధ దేశాలపై భారీగా ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్

### కుప్పకూలిన ప్రపంచ మార్కెట్లు

### జుకర్ బర్గ్, బెజోస్, మస్క్ లకు తీవ్ర నష్టాలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త పన్నుల విధానాన్ని ప్రకటించడంతో ప్రపంచ మార్కెట్లు కుప్పకూలాయి. అపర కుబేరులు మార్క్ జుకర్‌బర్గ్, జెఫ్ బెజోస్, ఎలాన్ మస్క్ ఒక్కరోజులోనే భారీగా నష్టపోయారు. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సంపద ఒక్కరోజులో 17.9 బిలియన్ డాలర్లు (రూ. 1.5 లక్షల కోట్లు) తగ్గింది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 16 బిలియన్ డాలర్లు (రూ. 1.3 లక్షల కోట్లు), టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ 8.7 బిలియన్ డాలర్ల (రూ. 74 వేల కోట్లు) నష్టాన్ని చవిచూశారు.

ట్రంప్ ప్రభుత్వం వివిధ దేశాలపై ప్రతీకార సుంకాలు విధించడంతో స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు గురయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు. ఈ ప్రకటన వెలువడిన వెంటనే మొదట అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. కోవిడ్-19 మహమ్మారి తర్వాత ఇదే అతిపెద్ద ఆర్థిక పతనం అని నిపుణులు చెబుతున్నారు. పన్నుల ప్రభావం వల్ల వ్యాపార వ్యయాలు పెరగడం, ప్రపంచ వాణిజ్యం మందగించడం, సాంకేతిక రంగం పనితీరు దిగజారడం వంటి కారణాల వల్ల ఇన్వెస్టర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు.

**ఇతర సంస్థల వ్యవస్థాపకులు, సీఈఓల నష్టాలు**

- ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ 7.4 బిలియన్ డాలర్లు (రూ. 63 వేల కోట్లు) నష్టపోయారు.
- మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 774 మిలియన్ డాలర్లు (రూ. 6,363 కోట్లు) నష్టపోయారు.
- ఆల్ఫాబెట్ సహ వ్యవస్థాపకులు లారీ పేజ్, సెర్గీ బ్రిన్ వరుసగా 4.9 బిలియన్ డాలర్లు (రూ. 41 వేల కోట్లు), 4.6 బిలియన్ డాలర్లు (రూ. 39 వేల కోట్లు) నష్టపోయారు.
- ఆల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్ 18 మిలియన్ డాలర్లు (రూ. 153 కోట్లు) నష్టపోయారు.
- ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ 68 మిలియన్ డాలర్ల (రూ. 581 కోట్లు) నష్టాన్ని చవిచూశారు.

**అమెరికా మార్కెట్ల పతనం**

ట్రంప్ ప్రకటనతో అమెరికా మార్కెట్లు 2022 నాటి కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఎస్ అండ్ పి 500 సూచిక 275.05 పాయింట్లు తగ్గి 5,395.92 వద్ద ముగిసింది. నాస్‌డాక్ కాంపోజిట్ 1,053.60 పాయింట్లు తగ్గి 16,547.45 వద్ద ముగిసింది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ యావరేజ్ 1,682.61 పాయింట్లు తగ్గి 40,542.71 వద్ద ముగిసింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉందని %ఖదీూ% విశ్లేషకులు తెలిపారు. వ్యాపార సంస్థలు లాబీయింగ్ ప్రయత్నాలను ముమ్మరం చేస్తాయని, ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని %ఖదీూ% పేర్కొంది. చర్చల ద్వారా పన్నులను తగ్గించే అవకాశం ఉందని, ఆర్థిక మంత్రి బెస్సెంట్ కూడా ఇదే విషయాన్ని బ్లూమ్‌బెర్గ్ ఇంటర్వ్యూలో చెప్పారని తెలిపింది. కాగా, అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (%×జుజుూూ%) కింద ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇంత విస్తృతమైన ఆర్థిక విధాన మార్పులకు ఈ చట్టాన్ని ఉపయోగించడం ఇదే మొదటిసారి.

## స్మార్ట్ పరుపు.. స్లీప్ ట్రాక్ రింగ్





హెల్త్ ట్రాకర్లు చాలావరకు అన్ని ఆభరణాల రూపాల్లోనూ వచ్చేసినట్టు, అనేక రకాల స్లీప్ ట్రాకర్లు కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి. వేలికి ధరించే ఈ 'ఔరా రింగ్ జెన్3' నిద్ర వ్యవధి, నాణ్యతను ట్రాక్ చేస్తుంది. వీటితోపాటు హృదయ స్పందన, శ్వాస విధానాలు, శరీర కదలికలను కూడా పర్యవేక్షించి, 'స్లీప్ ఫిట్‌నెస్ స్కోర్'ను ఇస్తుంది. మొబైల్‌కు అనుసంధానం చేసుకొని, యాప్ సాయంతో ఉపయోగించుకోవచ్చు. ధర రూ. 21,414.

**స్మార్ట్ పరుపు**

మంచి నిద్రకు మంచి పరుపు చాలా ముఖ్యం. మెత్తటి పరుపులు నిద్రకు అనుకూలంగా ఉంటాయి. కాని, ఇప్పుడు వచ్చే ఈ స్మార్ట్ పరుపులు మిమ్మల్ని హాయిగా నిద్రపోయేలా చేస్తాయి. ఇవి నిద్ర అలవాట్లు, కదలికలను పర్యవేక్షించడానికి వీటిలో సెన్సార్లు ఉంటాయి. మీరు ఎంత బాగా నిద్రపోతున్నారనే విషయాన్ని ట్రాక్ చేసి, సమాచారం ఇస్తాయి. సౌకర్యవంతంగా ఉండటానికి శరీర ఉష్ణోగ్రతను అనుకూలంగా మార్చి, హాయిగా నిద్రపోయేలా చేస్తాయి.

## ఫ్రీగా జియో హాట్‌స్టార్.. ఆఫర్ ప్లాన్ల పొడిగింపు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫీవర్ దేశాన్ని ఊపేస్తోంది. ఈ ఐపీఎల్-2025 18వ సీజన్ ఇప్పటికే రెండు వారాలు పూర్తి చేసుకుంది. ఈ సీజన్ ఈసారి కొత్త ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్‌లో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ అవుతోంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు జియో హాట్‌స్టార్‌లో ఐపీఎల్‌ను ఉచితంగా వీక్షించే ప్రత్యేక రీఛార్జ్ ప్లాన్లను జియో లాంచ్ చేసింది. జియో ప్రకటించిన ఆఫర్ల ప్రకారం.. జియో హాట్‌స్టార్ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌ను అందించే ప్రత్యేక ప్లాన్లను రీఛార్జ్ చేసుకునేందుకు మార్చి 31 వరకు అవకాశం ఉండేది. అయితే ఈ టోర్నమెంట్ కు లభిస్తున్న ఆదరణ దృష్ట్యా ఈ ఆఫర్ ను ఏప్రిల్ 15 వరకు పొడిగిస్తూ జియో నిర్ణయం తీసుకుంది. జియో హాట్‌స్టార్ ఉచిత సబ్‌స్క్రిప్షన్ కోసం కొత్త జియో సిమ్ కొనడం లేదా ప్రత్యేక ప్లాన్లతో ఇప్పటికే ఉన్న ప్లాన్లను రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. జియో హాట్‌స్టార్ ఉచిత సబ్‌స్క్రిప్షన్‌తో యూజర్లు 4కే రిజల్యూషన్ లో టీవీ, మొబైల్ రెండింటిలోనూ ఐపీఎల్‌ను ఉచితంగా వీక్షించవచ్చు. ఈ ప్లాన్ ద్వారా అభిమానులు ఈ సీజన్లోని ప్రతి మ్యాచ్‌ను ఇంట్లో లేదా ప్రయాణంలో ప్రత్యక్షంగా వీక్షించవచ్చు. ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా హై క్వాలిటీ స్ట్రీమింగ్‌ను ఆస్వాదించవచ్చు.

**ఫ్రీ జియో హాట్‌స్టార్ ప్లాన్లు ఇవే..**




- రూ. 100 ప్లాన్: ఇది డేటా యాడ్‌ఆన్ ప్లాన్. దీంతో 5జీబీ డేటా, 90 రోజులపాటు జియో హాట్‌స్టార్ యాక్సెస్ లభిస్తుంది.
- రూ. 195 ప్లాన్: ఇది జియో క్రికెట్ డేటా ప్యాక్. దీంతో 15జీబీ డేటా, 90 రోజులపాటు జియో హాట్‌స్టార్ యాక్సెస్ లభిస్తుంది.
- రూ. 949 ప్లాన్: ఇది 84 రోజుల కాంప్రహెన్సివ్ ప్లాన్. దీంతో ప్రతిరోజూ 2జీబీ 4జీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, అన్‌లిమిటెడ్ కాల్స్, 5జీ ప్రయోజనాలు ఉంటాయి. 84 రోజులపాటు జియో హాట్‌స్టార్ యాక్సెస్ లభిస్తుంది. అదనంగా జియోక్లౌడ్, ఓటీటీ, ఇతర టెలికమ్ బెనిఫిట్లు ఆనందించవచ్చు.

## 2025 మార్చిలో ఎక్కువమంది కొన్న కారు ఇదే..



2025 మార్చిలో ఇండియన్ ఆటోమొబైల్ పరిశ్రమలో అత్యధికంగా అమ్ముడైన కారుగా 'హ్యుందాయ్ క్రెటా' రికార్డ్ క్రియేట్ చేసింది. ఇది 18,059 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసిందని హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ప్రకటించింది. హ్యుందాయ్ క్రెటా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,94,871 యూనిట్ల అమ్మకాలతో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన మూడవ కారుగా నిలిచింది. మొత్తం అమ్మకాల పరంగా ఇది 20 శాతం వృద్ధిని నమోదు చేసింది. క్రెటా ప్రారంభమైనప్పటినుంచి.. ఇప్పటి వరకు అత్యధిక అమ్మకాలు ఇదే కావడం గమనార్హం. హ్యుందాయ్ కంపెనీ క్రెటా కారును మార్కెట్లో లాంచ్ (2015) చేసి పదేళ్లు పూర్తయ్యాయి. ప్రారంభం నుంచి మంచి అమ్మకాలతో ముందుకు సాగుతున్న క్రెటా కారు.. మొత్తం మూడు ఇంజిన్ ఎంపికలతో లభిస్తుంది. అవి 1.5 లీటర్ పెట్రోల్, 1.5 లీటర్ డీజిల్, 1.5 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్లు. మొత్తం 10 వేరియంట్లలో అందుబాటులో ఉన్న హ్యుందాయ్ క్రెటా కారు ధరలు రూ. 11.10 లక్షల నుంచి రూ. 20.50 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉన్నాయి. కాగా ఇది ఈ మధ్య కాలంలోనే ఎలక్ట్రిక్ రూపంలో కూడా మార్కెట్లో అడుగుపెట్టింది. ఇది 42 కిలోవాట్, 51.4 కిలోవాట్ బ్యాటరీ ఎంపికలతో లభిస్తుంది. దీని ప్రారంభ ధర రూ. 17.99 లక్షలు (ఎక్స్ షోరూమ్).

## భారత్‌లో ఇకపై ఈ రెండు బైకులు కనిపించవు!



ఇండియన్ మార్కెట్లో బీఎండబ్ల్యూ మోటోరాడ్ ఎప్పటికప్పుడు కొత్త బైకులను లాంచ్ చేస్తూ.. అధిక ప్రజాదరణ పొందుతోంది. అయితే కంపెనీ ఇప్పుడు భారతదేశంలో తన G 310 GS & G 310 R బైకులను నిలిపివేసింది. ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇవ్వకపోవడం, అమ్మకాలు అంతంత మాత్రంగానే ఉండటం వల్ల కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నిజానికి కంపెనీ ఈ బైకుల డెలివరీలను 2025 జనవరి నుంచే నిలిపివేసింది. సుమారు ఏడు సంవత్సరాలు ఇండియాలో అమ్మకానికి ఉన్న అత్యంత సరసమైన ఈ బీఎండబ్ల్యూ బైకులను కంపెనీ దాని లైనప్ నుంచి తీసివేసింది. దీనిపై బీఎండబ్ల్యూ మోటోరాడ్ అధికారికంగా స్పందించలేదు.

బీఎండబ్ల్యూ G 310 GS & G 310 R బైకులు 313 సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ ద్వారా 34 %దీష్ట్రజూ% పవర్, 28 %చీఎ% టార్క్ అందిస్తుంది. ఇంజిన్ 6 స్పీడ్ గేర్‌బాక్స్‌ను పొందుతుంది. జీ 310 జీఎస్ 145 కిమీ/గం వరకు వేగవంతం అవుతుంది. జీ 310 ఆర్ బైక్ టాప్ స్పీడ్ 143 కిమీ/గం.

బీఎండబ్ల్యూ కంపెనీ ఈ రెండు బైకులను నిలిపివేయడానికి.. సరైన అమ్మకాలు లేకపోవడం మాత్రమే కాదు, పూర్తిగా కొత్త ప్లాట్‌ఫామ్‌కు మార్గం సుగమం చేసుకోవడానికి అని తెలుస్తోంది. బహుశా రాబోయే రోజుల్లో కొత్త బైకులు మార్కెట్లోకి లాంచ్ అయ్యే అవకాశం ఉందని, నిలిపివేసిన బైకుల స్థానాన్ని అవి భర్తీ చేస్తాయని తెలుస్తోంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.